



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :103 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం18 డిసెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 103 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE WED 18 DECEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelluru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur




## యువ వైద్యులు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలందించాలి

- ఏపీలో ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన
- రాష్ట్రపతి ముర్ముకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ స్వాగతం
- మంగళగిరి ఎయిమ్స్ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి
- 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు ప్రదానం
- ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బయల్దేరిన రాష్ట్రపతి



పెన్ పవర్ డెస్క్:యువ వైద్యులు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలందించాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సూచించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ముర్ముకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా పలువురు స్వాగతం పలికారు. అనంతరం ఎయిమ్స్‌కు చేరుకున్న రాష్ట్రపతి.. మొదటి బ్యాచ్‌గా వైద్య విద్య పూర్తి చేసుకున్న 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. "వైద్య వృత్తిని ఎంచుకోవడం ద్వారా విద్యార్థులు మానవత్వంతో సేవ చేసే దారిని ఎంచుకున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి.. వారి ఆరోగ్యం మెరుగుపరిచే అమూల్యమైన అవకాశం మీకు వస్తుంది. మీలాంటి యువ వైద్యులు.. గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి. జాతి సమ్మిళిత ఆరోగ్య సంరక్షణలో ప్రత్యేకించి మీలాంటి యువ వైద్యులు కీలక పాత్ర పోషించాలి. ఈ దశలో మీరు చిత్తశుద్ధితో పనిచేసి.. దేశ ఆరోగ్యాభివృద్ధిలో పాలుపంచుకుంటారని ఆశిస్తున్నా" అని రాష్ట్రపతి అన్నారు

### ఎయిమ్స్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం: చంద్రబాబు

మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అత్యాధునిక సేలందిస్తున్న మంగళగిరి ఎయిమ్స్ దేశంలో మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. మంగళగిరి ఎయిమ్స్ కోసం మరో 10 ఎకరాల స్థలం కేటాయిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు లోకేశ్, సత్యకుమార్ పాల్గొన్నారు.

## కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన

- 4 రోజుల పాటు కొనసాగనున్న భువనేశ్వరి పర్యటన
- 4 మండలాల్లో వివిధ వర్గాలను కలవనున్న సీఎం చంద్రబాబు అర్ధాంగి
- డీఎస్సీ అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం



పెన్ పవర్ డెస్క్:ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అర్ధాంగి నారా భువనేశ్వరి ఎల్లుండి (డిసెంబరు 19) నుంచి కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. భువనేశ్వరి 4 రోజుల పాటు 4 మండలాల్లో పర్యటించనున్నారు. మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ముఖ్యంగా, డీఎస్సీ అభ్యర్థులతో వివరాలు 2లో..

## టీడీపీలో చేరనున్న మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని




- ఉదయం 11 గంటలకు టీడీపీలో చేరుతున్న ఆళ్ల నాని
- ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించిన ఎమ్మెల్యే బడేటి చంటి
- వైసీపీ నేతలు టీడీపీ వైపు చూస్తున్నారని వ్యాఖ్య

వివరాలు 2లో..

## లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు..

### ప్రవేశపెట్టిన ప్రధాని మోదీ సర్కారు



- సభలో ప్రవేశపెట్టిన న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్
- 129వ రాజ్యాంగ సవరణ బిల్లుగా ప్రతిపాదించిన కేంద్రం
- తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలు

పెన్ పవర్ డెస్క్: దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతున్న జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్ ముందుకు వచ్చింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ఈ బిల్లును ఇవాళ (మంగళవారం) లోక్‌సభలో ప్రవేశపెట్టారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు ఉద్దేశించిన వివరాలు 2లో..

## ఓటర్లు ప్రతి ఏడాది ఏదో ఎన్నిక కోసం పోలింగ్ బూత్‌కు వెళ్లాల్సిన పని ఉండదు

- జమిలి ఎన్నికలు దేశాభివృద్ధికి దోహదపడతాయన్న కోవింద్
- ఓట్ల కోసం ప్రతి ఏడాది నేతలు రావడం పట్ల ప్రజలు విసిగిపోయారని వ్యాఖ్య
- జమిలి వల్ల జీడీపీ అదనంగా 1.5 శాతం పెరుగుతుందని జోస్యం



వివరాలు 2లో..

## మరో గోడౌన్ పై అనుమానం ఉంది



- మరో గోడౌన్ లో కూడా తనిఖీలు చేస్తామన్న మనోహర్
- ప్రజలకు చెందాల్సిన బియ్యాన్ని దారి మళ్లిస్తున్నారని మండిపాటు
- తప్పు చేసిన వాళ్లు చట్టం నుంచి తప్పించుకోలేరని వ్యాఖ్య

వివరాలు 2లో..

## లగచర్ల రైతులకు సంఘీభావంగా.. చేతులకు బేడీలతో అసెంబ్లీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు!

పెన్ పవర్ డెస్క్:లగచర్ల రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న పద్ధతిలో నిరసన తెలిపారు. నల్ల రంగు అంగీలు, చేతులకు బేడీలు వేసుకుని ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరయ్యారు. "ఇదేమి రాజ్యం.. ఖాకీ రాజ్యం.. దోపిడి రాజ్యం, లాఠీ రాజ్యం.. లూటీ రాజ్యం, రైతులకు సంకెళ్లా సిగ్గు సిగ్గు" అంటూ అసెంబ్లీ లాబీల్లో నినాదాలు చేశారు. లగచర్ల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఈ వినూత్న నిరసన తాలూకు వీడియో ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తోంది.



## విజయసాయిరెడ్డికి డీఎన్ఏ టెస్ట్ నిర్వహించండి.. నా బిడ్డకు తండ్రి ఎవరో తేల్చండి

- లోకేశ్ ను కలిసిన శాంతి భర్త మోహన్
- తన భార్యను లోబరుచుకుని విజయసాయి భూములు కొల్లగొట్టారన్న మోహన్
- తన భార్యతో మగబిడ్డను కన్నారని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్: వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన భార్యను లోబరుచుకుని విశాఖపట్నంలో రూ. 1,500 కోట్ల విలువైన భూ ములు కొల్లగొట్టారని, ఆయన అక్రమాలు, అసాంఘిక కార్యక లాపాలపై పోరాడుతున్నందుకు తనను ఇటీవల హైదరాబాద్ వివరాలు 2లో..




## వాలంటీర్ వ్యవస్థ లేకుండా చేశారు



- వైసీపీ హయాంలో పెన్షన్ల పంపిణీ పారదర్శకంగా జరిగిందన్న మల్లాది విష్ణు
- చంద్రబాబు 3 లక్షల మంది పెన్షన్లను తొలగించారని మండిపాటు
- పెన్షన్ల తొలగింపును వ్యతిరేకిస్తున్నామని వ్యాఖ్య

వివరాలు 2లో..

## మరో వివాదానికి తెరలేపిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ

- బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రిస్టియన్ల భద్రతపై ప్రియాంకగాంధీ ఆందోళన
- వారికి మద్దతుగా నిలవాలని స్లోగన్లు రాసి ఉన్న బ్యాగుతో పార్లమెంటుకు
- మొన్న 'పాలస్తీన్' అని రాసి ఉన్న బ్యాగుతో వచ్చిన ప్రియాంక


వివరాలు 2లో..



## జోగి రమేశ్ రాక గురించి తెలియదు... టీడీపీ కార్యకర్తలు నన్ను క్షమించాలి

- పార్టీ ప్రమేయం, తన ప్రమేయం లేకుండా ఈ పొరపాటు జరిగిందన్న మంత్రి
- గౌడ సంఘం నేతల్లో వైసీపీ సానుభూతిపరులు ఉండటంతో జోగి వచ్చి ఉంటాడని వెల్లడి
- ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉండడంతో ఆహ్వానపత్రికను పూర్తిగా గమనించలేదన్న మంత్రి
- చంద్రబాబు, లోకేశ్ తనకు చాలా గౌరవం ఇచ్చారని, దానిని నిలబెట్టుకుంటానన్న మంత్రి
- వైసీపీ తాను నుండి చించుకొని బయటకు వచ్చిన నన్ను టీడీపీ ఆదరించిందన్న పార్థసారథి
- టీడీపీ కార్యకర్తలు, నాయకుల కోసమే తాను అహర్నిశలు పని చేస్తున్నానని వ్యాఖ్య
- భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటానని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:బలహీనవర్గాల నాయకుడు, సా మాజిక న్యాయం కోసం పోరా డిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు బాధపడే సంఘటన జరిగిందని, ఈ విషయంలో కార్యకర్తలు తనను క్షమించాలని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, వివరాలు 2లో..



## పేర్ని నాని కుటుంబం మొత్తం పరారీలో ఉంది

- పేర్ని నాని 187 టన్నుల బియ్యం తినేశారన్న కొల్లు రవీంద్ర
- చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వ్యాఖ్య
- పేర్ని నాని గోడౌన్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టనున్న అధికారులు



పెన్ పవర్ డెస్క్: పేదలకు చేరాల్సిన బియ్యం బొక్కేసి నీతి కబుర్లు చెపుతున్నాడంటూ వైసీపీనేత, మాజీ మంత్రి పేర్ని నానిపై మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. చట్ట ప్రకారం పేర్ని నానిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కోట్లు కురిపిస్తున్న కనిపించని కరెన్సీ

బిట్‌కాయిన్ రికార్డ్ ధరకు చేరింది. ప్రపంచవ్యాప్తంగా ఇటీవల కాలంలో పెట్టుబడిదారులు ఆలోచన మారింది. ముఖ్యంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడినిచ్చే పథకాలపై ఆసక్తి చూపుతున్నారు. అలాగే తక్కువ సమయంలోనే అధిక లాభాలను పొందాలని కోరుకుంటున్నారు. పెట్టుబడి రిస్క్ అయినా పర్లేదు కానీ అధిక రాబడి కోరుకునే వారు ఎక్కువగా ఉన్నారు. ఇటీవల కాలంలో బిట్ కాయిన్‌లో పెట్టుబడి వారికి అధిక రాబడి వచ్చింది.డోనల్డ్ ట్రంప్ ఎన్నికల్లో విజయం సాధించినప్పటి నుంచి ఈ క్రిప్టోకరెన్సీ ధర 50 శాతానికి పైగా పెరిగి గరిష్ఠ స్థాయిని తాకింది. క్రిప్టో కరెన్సీకి అమెరికాను రాజధానిగా చేస్తానని ట్రంప్ గతంలో ప్రకటించిన నేపథ్యంలో ఇంకా ఇది జోరందుకుంది. ఇక కొవిడ్ పరిణామాల ప్రారంభంలో 5 వేల డాలర్లుగా ఉన్న బిట్ కాయిన్ .. 2021 నవంబర్ నెలలో 69 వేల డాలర్ల స్థాయికి పెరిగింది. మళ్లీ భారీగా పడిపోయింది కూడా. ఇప్పుడు ట్రంప్ గెలవడంతో రికార్డు స్థాయికి చేరింది. 2009లో పరిచయమైన బిట్‌కాయిన్ ధర అప్పుడు జీరోగా ఉంది. 2011 ఫిబ్రవరిలో ఒక డాలరుకు చేరింది. ఇప్పుడు ప్రపంచంలోనే మోస్ట్ పాపులర్ క్రిప్టో కరెన్సీగా అవతరించింది. లక్ష డాలర్లకు సమీపంలోకి వచ్చింది. నవంబర్ 26న ఈ బిట్ కాయిన్ రేటు 93 వేల డాలర్లుగా ఉంది. ఈ లెక్కన ఉదాహరణకు 2011లో రూ. 100 ఇన్వెస్ట్ చేసినట్లయితే 2.22 బిట్‌కాయిన్స్ వచ్చేవి. అప్పట్లో ఒక డాలర్ ధర రూ. 45.50 గా ఉండేది. ఈ లెక్కన ఇప్పుడు ధర బిట్ కాయిన్ ధర రూ. 82 లక్షలపైనే ఉండగా.. 2.22 బిట్‌కాయిన్స్‌పై ఇది రూ. 1.65 కోట్లుగా ఉంది. అంటే 2011లో రూ. 100 పెట్టుబడిని రూ .1.65 కోట్లు చేసిందన్నమాట. ఇంకాస్త పెట్టుబడి అప్పట్లో ఎక్కువ పెడితే ఇంకా ఎక్కువ రిటర్న్ వచ్చేవని చెప్పొచ్చు.ఇది కేవలం ఎంత పెట్టుబడికి ఎంత రిటర్న్ వచ్చాయని తెలిపేందుకు ఉద్దేశించింది మాత్రమే. దీంట్లో పెట్టుబడులు పెట్టాలని మేం చెబుతున్నట్లు కాదు. దీని కోసం ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవాలి. భారత్‌లో క్రిప్టో కరెన్సీకి చట్టబద్ధత లేదు. ఇందులో వచ్చే లాభాలపై పన్ను కూడా భారీగానే ఉంటుంది. ఆర్బీఐ కూడా కొంతకాలంగా క్రిప్టో కరెన్సీపై కఠిన వైఖరి ప్రదర్శిస్తోంది.ఆసియా ట్రేడ్‌లో ఒక దశలో 1,06,000 డాలర్లకు(రూ. 90 లక్షలు) చేరిన బిట్‌కాయిన్ ధర తర్వాత 1,05,000 డాలర్లకు(సుమారు రూ. 89.10 లక్షలు) తగ్గింది.బిట్‌కాయిన్ ప్రపంచంలోని క్రిప్టోలన్నిటిలోనూ అత్యంత ఎక్కువ విలువ కలిగిన కరెన్సీ.క్రిప్టోకరెన్సీల విషయంలో బైడెన్ కంటే ట్రంప్ మరింత అనుకూలంగా వ్యవహరిస్తారని భావిస్తున్నారు.నవంబర్ 5, 2024న బిట్‌కాయిన్ ధర 67,800 డాలర్లు అంటే సుమారు రూ. 58 లక్షలు ఉంటే డిసెంబర్ 5 నాటికి బిట్‌కాయిన్ ధర 1,02,639 డాలర్లకు సుమారు రూ. 88 లక్షలకు చేరుకుంది. బిట్ కాయిన్ ధర మునుపెన్నడూ లేని విధంగా కేవలం ఒక నెలలో 51 శాతం జంప్ చేయడం ఆశ్చర్యపరిచిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో రాజకీయ, ఆర్థిక పరిణామాల నేపథ్యంలో బిట్ కాయిన్ ధర భారీగా పెరిగిందని పేర్కొంటున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఇటీవలి విజయం సాధించడంతో బిట్ కాయిన్స్‌లో పెట్టుబడికి ఇన్వెస్టర్లు ఎగబడ్డారు. ఎన్నికల సమయంలో ట్రంప్ ప్రో క్రిప్టోగా విస్తృతం ప్రచారం చేయడంతో ట్రంప్ విజయంతో క్రిప్టోకరెన్సీ మార్కెట్‌లో కొత్త విశ్వాసాన్ని రేకెత్తించిందని వివరిస్తున్నారుఓ పెట్టుబడిదారుడు నవంబర్ 5న బిట్‌కాయిన్‌లో రూ. 1 లక్ష ఇన్వెస్ట్ చేసి ఉంటే ప్రస్తుత పెరుగుదలతో రూ.1,51,712 చేరుకుంది. అంటే ఒక నెలలో లాభం రూ. 51,712గా ఉంది. అంటే నెలలోనే 51.7 శాతం రాబడి వచ్చింది. అలాగే రూ. 10 లక్షల పెట్టుబడిపై రూ. 5,17,120, రూ.50 లక్షల పెట్టుబడిపై లాభం రూ.25,85,600. బిట్ కాయిన్ పెరుగుదల అనేది ట్రంప్ ఎన్నికల విజయంతో ఆధారపడిం ఉందని నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ ఎన్నికతో బిట్ కాయిన్ అధిక లాభాలను అందించింది. క్రిప్టోకరెన్సీల కోసం అనుకూలమైన రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను ట్రంప్ గతంలో సూచించాడు. అందువల్ల అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆయన విజయం క్రిప్టోకరెన్సీ మార్కెట్‌ను పెంచింది.డిజిటల్ ఆస్తులలో సంస్థాగత పెట్టుబడిని ప్రోత్సహిస్తూ ట్రంప్ పరిపాలన వ్యాపార స్నేహపూర్వకంగా ఉంటుందని భావిస్తున్నారు. క్రిప్టో అనుకూల ప్రభుత్వం కఠినమైన నిబంధనలకు సంబంధించిన ఆందోళనలను తగ్గించి, మార్కెట్ సెంటిమెంట్‌ను పెంచుతుంది. క్రిప్టోకరెన్సీలకు ప్రపంచవ్యాప్త ఆమోదం పెరుగుతుండటంతో భారతీయ పెట్టుబడిదారులు బిట్‌కాయిన్‌ను ఎక్కువగా అన్వేషిస్తున్నారు. వాజిర్ ఎక్స్, కాయిన్ స్విచ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు తాజా ర్యాలీ మధ్య అధిక ట్రేడింగ్ వాల్యూమ్‌లను నివేదించాయి. అయితే భారతదేశంలో నియంత్రణ అనిశ్చితి ఆందోళనకరంగానే ఉందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు.దేశంలోని వ్యూహాత్మక చమురు నిల్వల తరహాలోనే డిజిటల్ కరెన్సీ జాతీయ నిల్వలను సృష్టించడాన్ని పరిశీలిస్తున్నట్లుగా గురువారం ట్రంప్ పునరుద్ఘాటించారు.ఆ ప్రకటన తరువాత బిట్‌కాయిన్ ధర పరుగులు తీసింది.'అమెరికా ఎన్నికల నాటి నుంచి బిట్‌కాయిన్ ర్యాలీ ఊపందుకుంది' అని బీబీసీతో ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ ఎక్స్ఎమ్. కామ్‌కు చెందిన పీటర్ మెక్‌గుయిర్ చెప్పారు.'ఈ ఏడాది చివరికల్లా బిట్‌కాయిన్ 1,20,000 డాలర్లు (రూ. కోటి), వచ్చే ఏడాది మధ్యలో 1,50,000 డాలర్లు (సుమారు రూ. 1.27 కోట్లు) దాటుతుందని చాలామంది ఇన్వెస్టర్లు భావిస్తున్నారు" అని ఆయన తెలిపారు.అమెరికా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్రిప్టోకరెన్సీ సలహాదారుగా సిలికాన్ వ్యాలీ ఎంటర్‌ప్రెన్యూర్ డేవిడ్ సాక్స్ పేరును ఈ నెల మొదట్లో ట్రంప్ ప్రకటించారు.డేవిడ్ సాక్స్ గతంలో పేపాల్ (ఖజీఎఖజీశ్రీ) సంస్థ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు. ట్రంప్ అడ్వైజర్ ఎలాన్ మస్క్‌కు ఆయన సన్నిహితుడు.

# ఓటర్లు ప్రతి ఏడాది ఏదో ఎన్నిక కోసం పోలింగ్ బూత్‌కు వెళ్లాల్సిన పని ఉండదు

**పెన్ పవర్ డెస్క్:**జమిలి ఎన్నికల ప్రతిపాదన 2029-30లో పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చిన తర్వాత ఏదో ఒక ఎన్నిక కోసం ఓటర్లు ప్రతి ఏడాది పోలింగ్ బూత్‌కు వెళ్లాల్సిన పని ఉండదని మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ అన్నారు. ఒకేసారి ఎన్నికలు ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల ప్రక్రియకు అది మరింత ఊతమిస్తుందన్నారు. తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన తరుణంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.
కోల్‌కతాలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఓట్ల కోసం ప్రతి సంవత్సరం నేతలు రావడం పట్ల ప్రజలు విసిగిపోయారన్నారు. తరుచూ అలాంటి పరిస్థితిని ప్రజలు కోరుకోవడం లేదని వ్యాఖ్యానించారు. జమిలి ఆర్థికాభివద్ధికి దోహదం చేస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న జీడీపీకి అదనంగా మరో 1.5 శాతం పెరుగుతుందన్నారు.తద్వారా భారత్ ప్రపంచ మూడో లేదా నాలుగో ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు. జమిలి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ చైర్మన్‌గా అనేక రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సంఘం అధికారులతో సమావేశమయ్యానని వెల్లడించారు. ఇందుకు సంబంధించి 18 వేల పేజీల నివేదిక అందరికీ అందుబాటులో ఉందన్నారు. గ్రంథాలయాలకు వెళ్లకుండానే ఒక మౌస్ క్లిక్‌తో వాటన్నింటిని చూడవచ్చన్నారు.

# టీడీపీలో చేరనున్న మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీకి రాజీనామా చేసిన మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని రేపు టీడీపీలో చేరుతున్నారు. రేపు ఉదయం 11 గంటలకు టీడీపీలో చేరుతున్నట్టు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. ఆళ్ల నాని టీడీపీలోకి రావడం పార్టీ శ్రేణులకు ఇష్టం లేదని... ఈ విషయాన్ని హైకమాండ్ దృష్టికి కూడా తీసుకెళ్లానని చెప్పారు. కానీ, హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుందని, అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవిస్తున్నామని తెలిపారు. వైసీపీ కుటుంబానికి సన్నిహితులు, జగన్ హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఉన్న నేతలు ఇప్పుడు టీడీపీ వైపు చూస్తున్నారని బడేటి చంటి అన్నారు.
రెండు నెలల క్రితం వైసీపీకి, పార్టీ పదవులకు ఆళ్ల నాని రాజీనామా చేశారు. పార్టీ పరంగా టీడీపీ ఎలాంటి హామీ ఇవ్వలేదని... ఆళ్ల నాని స్వచ్ఛందంగానే టీడీపీలో చేరుతున్నారని సమాచారం.

# మరో వివాదానికి తెరలేపిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ

**పెన్ పవర్ డెస్క్:**'పాలస్తీన్' అని రాసి ఉన్న బ్యాగ్‌ను ధరించి పార్లమెంట్‌కు వచ్చి వివాదానికి తెరతీసిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ.. ఆ మంటలు చల్లారకముందే మరో వివాదానికి కేంద్రబిందువు అయ్యారు. పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనార్టీలపై దాడుల నేపథ్యంలో వారికి మద్దతుగా నిలవాలన్న స్లోగన్ రాసి ఉన్న బ్యాగ్‌ను ధరించి కనిపించారు. ప్రియాంక బ్యాగ్ స్ఫూర్తితో ఇతర ప్రతిపక్ష ఎంపీలు కూడా అలాంటి బ్యాగులనే ధరించి నిరసన తెలిపారు. సోమవారం ప్రియాంక లోక్‌సభ జీరో అవర్‌లో మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతున్న దారుణాలపై గొంతెత్తాలని కోరారు. బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రిస్టియన్ల భద్రతపై ఢాకాతో దౌత్యపరమైన సంప్రదింపులు జరపాలని కోరారు.
ప్రియాంకగాంధీ వరుసగా పాలస్తీన్, బంగ్లాదేశ్ పేర్లతో కూడిన బ్యాగులు ధరించి పార్లమెంటుకు రావడం తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రియాంక బ్యాగ్ నిరసనలపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. దేశంలోని సమస్యల కంటే విదేశాల్లోని ఆందోళనలకే ఆమె ప్రాధాన్యం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపైనా ప్రియాంక స్పందించారు. తాను ఎలాంటి దుస్తులు ధరించాలో ఎవరు నిర్ణయిస్తారని ప్రశ్నించారు. తనకు నచ్చినవే ధరిస్తానని చెప్పుకొచ్చారు. తన ట్విట్టర్ హ్యాండిల్ చూస్తే ఈ విషయంలో తన వ్యాఖ్యలన్నీ ఇలాగే ఉండడాన్ని గమనిస్తారని పేర్కొన్నారు.

# లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు..

- మొదటి పేజీ తరువాయి
ఈ బిల్లును 129వ రాజ్యాంగ సవరణ బిల్లుగా కేంద్రం ప్రతిపాదించింది.ఈ బిల్లుపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ, సమాజ్ వాదీ పార్టీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ విమర్శల దాడికి దిగారు. ప్రతిపాదిత బిల్లు లోక్‌సభ శాసన సామర్థ్యానికి మించినదని, దీనిని తక్షణమే ఉపసంహరించుకోవాలని మనీశ్ తివారీ డిమాండ్ చేశారు. నియంతృత్వ పోకడకు ఈ బిల్లు నిదర్శనమని ఎస్పీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ అన్నారు.

**వ్యతిరేకించిన విపక్ష పార్టీలు**

కాంగ్రెస్, సమాజ్‌వాదీ, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, ఇండియన్ యూనియన్ ముస్లీం లీగ్(ఐయూఎంఎల్), శివసేన (యూబీటీ)
బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ బిల్లును పార్లమెంటరీ కమిటీకి పంపించాలని విపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ బిల్లు ఓటు హక్కుపై దాడి చేయడమేనని కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ వ్యతిరేకించారు. ఈ బిల్లును జేపీసీకి పంపించాలని ఆయన డిమాండ్ చేశారు.

**సమర్థించిన టీడీపీ**

వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును ఎన్డీయే ప్రభుత్వ భాగస్వామి అయిన టీడీపీ పార్టీ సమర్థించింది. లోక్‌సభ, అసెంబ్లీకి ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు పార్టీ సమ్మతం తెలిపింది.

# విజయసాయిరెడ్డికి డీఎన్‌ఏ టెస్ట్ నిర్వహించండి.. నా బిడ్డకు తండ్రి ఎవరో తేల్చండి

- మొదటి పేజీ తరువాయి
నుంచి కోల్ కతాకు బదిలీ చేయించారని సస్పెన్షన్ కు గురైన దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఉండవల్లి నివాసంలో ప్రజాదర్బార్ కు విచ్చేసిన మదన్ మోహన్... మంత్రి లోకేశ్ ను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు. విజయసాయి రెడ్డి, అడ్వొకేట్ సుభాష్ కలసి తన భార్య శాంతిని లోబరుచుకుని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పెద్ద ఎత్తున భూములు కొల్లగొట్టారని చెప్పారు. 2022-23 మధ్య కాలంలో తనను ఏమార్చి అమెరికా పంపిన విజయసాయి... నా భార్య శాంతితో రహస్యంగా సహజీవనం చేసి మగబిడ్డను కన్నారని తెలిపారు. తనకు న్యాయం చేయాల్సిందిగా రాష్ట్రపతి, ప్రధాని కార్యాలయాలతో పాటు రాష్ట్ర హోంమంత్రి, డీజీపీలను కలిసి విన్నవించానని తెలిపారు. ఇప్పటివరకు తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విజయసాయిరెడ్డికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి శాంతికి కలిగిన బిడ్డకు తండ్రి ఎవరో తేల్చాలని లోకేశ్ ను కోరారు. గత ప్రభుత్వ హయాంలో శాంతి అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేసిన కాలంలో రూ. 20 కోట్లకు పైగా అక్రమాస్తులు సంపాదించిందని చెప్పారు. కుంచనపల్లిలో రూ. 4 కోట్ల విలువైన విల్లా, జగన్ ఇంటి సమీపంలో రూ. 3 కోట్ల విలువైన ఇల్లు, విశాఖ సాగర్ నగర్ లో ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తోపాటు ఆమెకు విలాసవంతమైన కార్లు ఉన్నాయని తెలిపారు. విశాఖలో విజయసాయి, సుభాష్, తన భార్య శాంతి కలిసి కొట్టేసిన రూ. 1500 కోట్ల భూములపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లోకేశ్ ను కోరారు. విజయసాయి కుట్రతో కోల్ కతా బదిలీ అయిన తనను తిరిగి హైదరాబాద్ కు ట్రాన్స్ ఫర్ చేయించాలని విన్నవించారు. మదన్ విన్నపం పట్ల లోకేశ్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# పేర్ని నాని కుటుంబం మొత్తం పరారీలో ఉంది

- మొదటి పేజీ తరువాయి
187 టన్నుల బియ్యం తినేశారని... దీని విలువ రూ. 90 లక్షలు అని చెప్పారు. పేర్ని నాని కుటుంబం మొత్తం పరారీలో ఉందని తెలిపారు. వైసీపీ అంతా దొంగల పార్టీ అనే విషయం అందరికీ అర్థమవుతోందని చెప్పారు. మరోవైపు, పేర్ని నాని గిడ్డంగిలో రేషన్ బియ్యం మాయం కావడంపై అధికారులు చర్యలు చేపట్టారు. గోడౌన్ లో ప్రస్తుతం
ఉన్న బియ్యాన్ని మచిలీపట్నం మార్కెట్ యార్డ్ కు తరలిస్తున్నారు. 8 లారీల ద్వారా ఒక్కో లారీకి 500 బస్తాలను లోడ్ చేసి తరలిస్తున్నారు. మొత్తం బియ్యాన్ని తరలించిన తర్వాత గోడౌన్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టనున్నారు.

# కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన

- మొదటి పేజీ తరువాయి
ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. చిరు వ్యాపారులకు ఉపయోగపడే తోపుడు బళ్లు, దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేయనున్నారు. భువనేశ్వరి పర్యటన నేపథ్యంలో టీడీపీ శ్రేణులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నాయి.

## వాలంటీర్ వ్యవస్థ లేకుండా చేశారు

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ హయాంలో పెన్షన్ల పంపిణీ ఎంతో పారదర్శకంగా జరిగిందని... వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్లను అందించారని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వికలాంగులు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులకు జగన్ ప్రభుత్వం అండగా నిలబడిందని చెప్పారు.
వాలంటీర్ వ్యవస్థను చంద్రబాబు మనుగడలో లేకుండా చేశారని... ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి వాలంటీర్లను పక్కకు తప్పించారని మల్లాది విష్ణు విమర్శించారు. చంద్రబాబు 3 లక్షల మంది పెన్షన్లను తొలగించారని మండిపడ్డారు. 2 లక్షల మంది కొత్తగా పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్నారని... వారికి ఇవ్వకపోగా 3 లక్షల మంది పెన్షన్లను తీసేశారని విమర్శించారు. పెన్షన్లను తొలగించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. జగన్ హయాంలో 66 లక్షల మందికి పైగా పెన్షన్లను ఇచ్చారని చెప్పారు.

## మరో గోడౌన్ పై అనుమానం ఉంది

**పెన్ పవర్ డెస్క్:**పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం గోడౌన్ నుంచి మాయం అయిన అంశంలో వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబంపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. పేర్ని నాని గోడౌన్ లో తనిఖీలు నిర్వహించిన అధికారులు అందులో ఉన్న బియ్యాన్ని మచిలీపట్నంలోని మార్కెట్ యార్డుకు తరలించారు.
ఈ నేపథ్యంలో మంత్రి నాదెండ్ల మనోహన్ మట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో గోడౌన్ పై కూడా అనుమానం ఉందని... తనిఖీ చేస్తామని తెలిపారు. ప్రజలకు చెందిన బియ్యాన్ని దారి మళ్లిస్తున్నారని మండిపడ్డారు. క్షేత్ర స్థాయిలో వాస్తవాలను తెలుసుకుని దర్యాప్తు చేపట్టామని తెలిపారు. తప్పు చేసిన వాళ్లు చట్టం చేతుల్లోంచి తప్పించుకోలేరని చెప్పారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండవని అన్నారు.

# జోగి రమేశ్ రాక గురించి తెలియదు... టీడీపీ కార్యకర్తలు నన్ను క్షమించాలి

- మొదటి పేజీ తరువాయి
గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సర్దార్ గౌతు లచ్చన్న కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ పాల్గొనడం మీద వివిధ పత్రికల్లో రకరకాల కథనాలు వచ్చాయని గుర్తు చేశారు.
చంద్రబాబు, లోకేశ్ తనకు ఇచ్చిన గౌరవాన్ని జీవితంలో మర్చిపోలేనని, తనను ఆదరించిన కార్యకర్తలు మనోభావాలు దెబ్బతీసినందుకు మరోసారి క్షమాపణ చెబుతున్నానన్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను కార్యకర్తలకు తెలియజేయాలనే ఉద్దేశంతో మీడియా ముందుకు వచ్చినట్లు తెలిపారు.పార్టీరహితంగా, టీడీపీ మంత్రిగా, నూజివీడులో టీడీపీ అభ్యర్థిగా... విగ్రహావిష్కరణకు సహాయ సహకారాలు ఉంటాయని, తన అవసరం ఉందనుకుంటే చేస్తానని గౌడ సంఘం సోదరులకు హామీ ఇచ్చానన్నారు. అయితే ఈ కార్యక్రమానికి ఆహ్వానించే అతిథుల నుంచి... కార్యక్రమ ఏర్పాట్ల వరకు టీడీపీకి గానీ, టీడీపీ జాతీయ అధ్యక్షులు, మండల అధ్యక్షులకు గానీ, ఎలాంటి ప్రమేయం లేదని చెబుతున్నానన్నారు. ఈ కార్యక్రమాన్ని కేవలం గౌడ సంఘానికి సంబంధించిన వారు మాత్రమే నిర్ణయించారన్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఏ తేదీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలో చెప్పాలని గౌడ సంఘ నాయకులు తన వద్దకు చ్చారని, తాను డిసెంబర్ 15వ తేదీని సూచించినట్లు చెప్పారు. ఆ తర్వాత తనకు ఇన్విటేషన్ పంపించినా అది పూర్తిగా చదివే సమయం లేక పూర్తిగా గమనించలేదన్నారు. 15 వ తారీఖు ఐ అండ్ పీఆర్ మీటింగ్ ఉందని విగ్రహావిష్కరణకు రాలేనని కార్యక్రమాన్ని మీరే చేయాలని గౌడ సంఘ నేతలతో చెప్పానన్నారు. కానీ తాను రావాలని, తన కోసం ప్రోగ్రాంను మధ్యాహ్నానికి వాయిదా వేస్తామని వారు తనకు చెప్పారని, దీంతో అంగీకరించవలసి వచ్చిందన్నారు. ఐ అండ్ పీఆర్ మీటింగ్ పూర్తిచేసుకుని కార్యక్రమానికి హాజరయ్యానని, అక్కడకు వెళ్లిన తాను 'ఆ వ్యక్తి'ని చూసి షాక్‌కు గురయ్యానన్నారు. అది గౌడ సంఘం కార్యక్రమం కాబట్టి తాను సూచనలు, సలహాలు ఏమీ ఇవ్వకుండా... కార్యకర్తలకు మాత్రం క్షమాపణలు చెబుతున్నానన్నారు. అయితే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు అందరూ టీడీపీ నాయకులేనని వెల్లడించారు.

**జోగి రమేశ్‌తో వ్యక్తిగత సంబంధాలు లేవు**

తనకు, జోగి రమేశ్‌కు వ్యక్తిగత సంబంధాలేవీ లేవని స్పష్టం చేశారు. గతంలో తనపై తప్పుడు ఆరోపణలు చేసి తనను ఇబ్బంది పెట్టిన ఘటనలు కూడా ఉన్నాయన్నారు. ఇది ఉద్వేశ్యపూర్వకంగా జరిగిందని కాదని కార్యకర్తలకు మరోసారి చెబుతున్నానన్నారు. అక్కడ జరిగిన ర్యాలీలో కూడా టీడీపీ కోసం కష్టపడిన వారు, తన విజయం కోసం సహరించిన వారే ఉన్నారని తెలిపారు. అక్కడ ఎలాంటి గొడవ జరిగినా పార్టీకి కార్యకర్తలకు చెడ్డపేరు వస్తుందని భావించి తాను ఏమీ మాట్లాడలేకపోయినట్లు చెప్పారు. చంద్రబాబు, లోకేశ్ తనను నమ్మి తనకు గౌరవ ప్రధమైన హోదాను తనకు ఇచ్చారని, తాను ఎప్పుడూ పార్టీ కోసం, కార్యకర్తల బలాన్ని పెంచడం కోసం, కార్యకర్తల అవసరాలని తీర్చే విధంగా పోరాటం చేస్తానన్నారు. పత్రికల్లో వచ్చిన అవాస్తవాలను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.
ఆ తానులో నుంచి నన్ను నేను చీల్చుకుని టీడీపీలోకి వచ్చానని అందరికీ మరోసారి చెబుతున్నానన్నారు. రెండు రోజులుగా పత్రికల్లో వచ్చిన వార్తలను చూస్తే తాను వైసీపీని విమర్శించిన అంశాలు కూడా కనిపిస్తాయన్నారు. నేను వైసీపీకి అనుకూలంగా ఉన్నాననేది పచ్చి అబద్ధమన్నారు. ఈ సంఘటన ఉద్దేశపూర్వకంగా జరిగినది కాదన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల
# గుండెచప్పుడు షర్మిలమ్మ...





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 17:**
కాంగ్రెస్ కార్యకర్తలను సమైక్యపరిచి ఒకనాటి కాంగ్రెస్ కంచుకోటైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి కాంగ్రెస్ పాలిత రాష్ట్రంగా మార్చాలని దృఢ సంకల్పానికి ప్రతీక వైఎస్ షర్మిలా రెడ్డి అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాధాకృష్ణ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి జన్మదిన కార్యక్రమం చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రైవేట్ పాఠశాల ప్రాంగణంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థినులతో కేక్ కట్ చేయించారు. విద్యార్థినిలు ఒకరికొకరు కేక్ తినిపించుకొని షర్మిలమ్మకు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాకీర్ రాసిన'రైస్ ది వాయిస్' అనే పుస్తకాలను విద్యార్థులకు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచర్ల రామ కోటేశ్వరరావు ప్రముఖ స్వచ్ఛంద సంస్థ అధినేత డాక్టర్ చుక్కా విన్సెంట్ పాల్,ప్రముఖ బాల రచయిత డాక్టర్ దార్ల బుజ్జిబాబు రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్ రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ నాయకులు హాజీ షేక్ సలాం షేక్ నసురుద్దీన్ నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ బాజీ ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సాగి మల్లికార్జునరావు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాటూరి కోటేశ్వరరావు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు జాస్తి నాగాంజనేయులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన అతిథులలో ఒకరైన దార్ల బుజ్జిబాబు తన ప్రసంగంలో మధ్యయుగ భారతదేశ చరిత్రలో రాణి రుద్రమదేవి రజియా సుల్తానా స్వతంత్ర భారతదేశ పోరాట చరిత్రలో ఝాన్సీ లక్ష్మీబాయి స్వాతంత్ర్యానంతర భారతదేశంలో ఇందిరా గాంధీ విజయం సాధించడానికి కారణం అయిన ధైర్యాన్ని షర్మిలమ్మ పుణికి పుచ్చుకున్నందునే ఈనాడు సుదీర్ఘ చరిత్ర గలిగిన ఒక జాతీయ పార్టీ అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారని, ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి బాలిక ధైర్యాన్ని గుండెల నిండా నింపుకొని సమస్యల మీద పోరాటం చేయాలని స్వయం రక్షణ సాధించాలని అన్నారు. వై. యం .సి.ఏ సంస్థ డైరెక్టర్ డాక్టర్ చుక్కా విన్సెంట్ పాల్ మాట్లాడుతూ ప్రతి మనిషికి ప్రేరణ కావాలని ఆ ప్రేరణ బాల్యం నుంచే కలగాలని విద్యార్థి దశలో మీరు చూపే ప్రతిభ సాహసం మానవత్వం మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని ఈనాడు ఏ పోటీ పరీక్షలలో చూసిన బాలుర కన్నా బాలికలు ముందంజలో ఉంటున్నారని అదేవిధంగా తమను తాము రక్షించుకోవడంలో కూడా ఎవరిమీద ఆధారపడకుండా బాలికలు స్వయం రక్షణను సాధించాలని అందుకు జాకీర్ రాసిన రైస్ ది వాయిస్ పుస్తకం ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచెర్ల రామకోటేశ్వరరావు రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్ రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శులు హాజీ షేక్ సలాం, షేక్ నస్రుద్దీన్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగాంజనేయులు, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాటూరి కోటేశ్వరరావు పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ బాజీ ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సాగి మల్లికార్జునరావు చిలకలూరిపేట మండల కాంగ్రెస్ నాయకులు ఎం విశ్వేశ్వరరావు సాగి నరసింహారావు, పట్టణ కాంగ్రెస్ బి.సి.నాయకులు ఉప్పాల బాబు, పెదలెంక వెంకటేశ్వర్లు, పోలూరి మల్లికార్జున రావు ఎస్సీ నాయకులు పల్లె పోగు రాజు యువజన కాంగ్రెస్ నాయకులు కారుచోల స్వప్న కుమార్, చిలకా నాగరాజు పట్టణ భారత జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు షేక్ బాషా చిలకలూరిపేట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు షేక్ ఖాజాబుడే, షేక్ షేర్ హసన్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

### విదేశంలో విశేష ప్రతిభ కనబరిచి మాస్టర్స్ డిగ్రీ అందుకున్న
# చీరాల యువకిశోరం శ్రీమంతుల దుష్యంత్
వేలాది మందికి అత్యున్నత ఉపాధి అవకాశాలు కల్పించిన
సెయింట్ ఆన్స్ కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు కుమారుడే యువ కిషోరం దుష్యంత్
అత్యంత ప్రతిష్టాత్మకమైన డల్లాస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో మాస్టర్స్ డిగ్రీ అందుకున్న దుష్యంత్

**చీరాల, డిసెంబర్ పెన్ పవర్**
విదేశంలో విశేష ప్రతి భ కనబరిచి, చీరాల కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పి, అత్యధిక మార్కుల తో చీరాల యువకిశోరం శ్రీమంతుల దుష్యంత్,యూనివర్సిటీ ప్రతినిధుల ప్రశంసలతో, మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు. విదేశాలలో విజయదుంకా మ్రోగించిన ఈ యువ హీరో దుష్యంత్ మరెవరో కాదు..., చీరాలలో వేలాది మంది విద్యార్థులకి, అత్యున్నత ఉపాధి అవకాశా లు కల్పిస్తున్న, చీరాల సెయిం ట్ ఆన్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు కుమారుడే, యువ కిషోరం శ్రీమంతుల దుష్యంత్. డల్లాస్



లోని, అత్యంత ప్రతిష్టాత్మకమై న యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ లో, మాస్టర్ ఆఫ్ సైన్స్ బిజినెస్ ఎనాలటిక్స్ అండ్ ఆర్టిఫిషియ ల్ ఇంటెలిజెన్స్ లో, అత్యధిక మార్కులు సాధించి, విశేష ప్రతిభ కనబరిచి, మాస్టర్స్ డిగ్రీ అందుకున్న శ్రీమంతుల. దు ష్యంత్ ను, యూనివర్సిటీ చైర్ ఆఫ్ లీడర్ షిప్ రిచర్డ్స్ సి. బెన్సన్, ప్రత్యేకంగా అభినందిం చ టం, చీరాల ప్రాంత వాసుల కే గర్వ కారణం. విదేశాల్లో విజయదంకా మోగించిన శ్రీమంతు ల దుష్యంత్, కొన్నివేల మంది విద్యార్థులకు,అత్యున్నత ఉపాధి అవకాశాలు కల్పించిన చీరా ల సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్య ప్రతినిధులలో, ఒకరైన శ్రీమంతుల లక్ష్మణరా వు కుమారుడు కావటంతో, సెయింట్ ఆన్స్ కళాశాలలోనూ, చీరాల ప్రాంతంలోనూ ఆనంద సంబరాలు మిన్నంటాయి.

### తాగు,సాగునీటి అవసరాల కోసం
# గుంటూరు ఛానల్‌ను పొడిగించాలి
*జగన్ పాలనలో సాగునీటి రంగం నిర్వీర్యం*
*జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి*



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి 17**
గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసిందని, రైతుల ఆశలకు గండి కొట్టిందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసీపీ పాలన కాలంలో సాగునీటి రంగం నిరాదరణకు గురైందని వెల్లడించారు. ప్రజలకు తాగునీరు, సాగునీరు అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని సాగర్ కాల్వలను పొడిగించి, గుంటూరు ఛానల్ ఆధునికరించాలని కోరారు.

**హామీ ఇచ్చి మరిచిన జగన్...**
గత టీడీపీ హయాంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని బాలాజి గుర్తుచేశారు. వైఎస్సార్సీపీ హయాంలో ఇరిగేషన్ శాఖను 20 ఏళ్లు వెనక్కి లాగిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఉమ్మడి గుంటూరు,ప్రకాశం జిల్లాల పరిధిలోని వివిధ ప్రాంతాలకు తాగు, సాగు నీటి సమస్య పరిష్కారానికి గుంటూరు ఛానల్‌ను పెదనందిపాడు వరకు పొడిగించాలని గతం నుంచి రైతులు కోరుతున్నారని వివరించారు.. 2018లో ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్తిపాడు నియోజకవర్గంలో పర్యటిస్తున్న సమయంలో తాము అధికారంలోకి రాగానే ఈ పనులు చేపడతామని హామీ ఇచ్చారని, తన ఐదేళ్ల పాలనలో ఆ ఊసే ఎత్తలేదని తెలిపారు. ఆరుతడులకు సైతం నీరు అందించలేని స్థితిలో రైతులు ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్ అవసరాల కోసం. పోరుబాట పట్టారన్నారు.. గతంలొ పత్తిపాడు, పెదనందిపాడు, యడ్లపాడు, కాకుమాను, ప్రకాశం జిల్లాలోని పర్చూరు తదితర ప్రాంతాలలోని సుమారు 50 గ్రామాలకు చెందిన రైతులు రైతుయాత్ర ప్రారంభించారని వివరించారు. గుంటూరు ఛానల్ ఆధునీకరణ బృహత్తర ప్రాజెక్టు కు నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తే 50 వేల ఎకరాలు, 50 గ్రామాలకు సాగు, తాగు నీళ్లు అందే అవకాశం ఉంటుందన్నారు.

# మృతి చెందిన కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరుల
# కుటుంబాలను పరామర్శించిన : సిపిఐ నాయకులు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 17**
రూరల్ మండలం వేలూరు గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా మృతి చెందిన సిపిఐ పార్టీ సానుభూతిపరుల కుటుంబాలను సీపీఐ నాయకులు వారి గృహాల వద్ద పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగినది. సిపిఐ పార్టీ శతజయంతి వార్షికోత్సవం సందర్భంగా అమరుల కుటుంబాలను కలుసుకోవడం జరుగుతుందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీలకంగా పని చేసిన కుటుంబాలను, పార్టీ సానుభూతిపరుల కుటుంబ సభ్యులకు తాము ఎప్పుడు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ చిలకలూరిపేట పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, పూర్వపు చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్చార్జి కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ, నాయుడు శివకుమార్, మూసాబోయిన వెంకటేశ్వర్లు, వేలూరు గ్రామ సిపిఐ నాయకులు తంగిరాల జీవరత్నం, బొంతా శేషయ్య(బ్యాంక్) , బొంతా రాజారావు(పోలీస్), బొంతా జాన్, బొంతా నీలయ్య, బొంతా చిట్టి, బొంతా వీర్రాజు, బొంతా ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.


## విధులలో అలక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు
*మున్సిపల్ కమిషనర్ పతి శ్రీ హరిబాబు*





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 17**
పట్టణంలోని 8వ వార్డులో పారిశుధ్య పనులను కమిషనర్ పతి శ్రీ హరిబాబు మంగళవారం నాడు ఉదయం 6 గంటలకు ఆకస్మికంగా పరిశీలించారు. కళా మందిర సెంటర్ , ఆర్యవైశ్య కళ్యాణ మండపం తదితర ప్రాంతాల్లో పారిశుధ్య స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 1,2,వ డివిజన్ ల పరిధిలోని వివిధ గార్బేజ్ ల వద్ద చెత్త సేకరణ ఆలస్యం కాకుండా పారిశుధ్య పనులు సరి అయినా టైమ్ కు జరిగేలా చూసుకోవాలని కార్మికులకు ఆదేశించారు,అక్కడి నుండి పట్టణంలోని వివిధ వార్డుల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. అనంతరం,1వ డివిజన్ శానిటేషన్ కార్యాలయం వద్ద ఉన్న శానిటరి ఇన్‌స్పెక్టర్ రమణారావు, శానాటరీ మేస్త్రిలు , సచివాలయ సిబ్బంది కి ఆయన పలు సూచనలు చేశారు,పారిశుధ్య విధుల సమయంలో అలెక్ష్యంగా ఉన్న ,సరిగా విధులు నిర్వర్తించకున్న చర్యలు తప్పవని హెచ్చరించారు.

## 75 వసంతాలు పూర్తి చేసుకున్న పెన్షనర్స్ ఘనంగా సత్కరించిన, సదాశివరావు, కరిముల్లా



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 17**
ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయ సమీపంలోఉన్న పెన్షనర్స్ అసోసియేషన్ హాల్ నందు మంగళవారం పెన్షనర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెల్లూరు సదాశివరావు, టిడిపి రాష్ట్ర నాయకులు షేక్ కరిముల్లాలు, ముఖ్య అతిథులకు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారిరువురూ మాట్లాడుతూ పల్నాడు జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు నాగభూషణము,మాధవరెడ్డిలు. ఈ సందర్భంగా 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పెన్షనర్స్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కందిమళ్ళ మురళీధర్ రావు, ప్రధాన కార్యదర్శి బిట్రా నాగేశ్వరరావు, జి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ నాగిరెడ్డి, బెల్లంకొండ వీరాంజనేయులు, కనుమూరి జాషువా,చుక్కా విన్సెంట్ పాల్, పెన్షనర్స్ పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో పెన్షనర్స్ పితామహుడు డి ఎస్ నకర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## హిందూ స్మశాన వాటిక నిర్మాణానికి రు.లక్ష ఆర్థిక చేయూతను అందించిన రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల




**చీరాల, డిసెంబర్ 17,పెన్ పవర్**
కొత్తపేట పంచాయతీ పరిధిలో, కొత్త పేట గ్రామస్తుల సమిష్టి కృషితో, రు.50 లక్షల వ్యయంతో, సర్వాంగ సుందరంగా నిర్మించబడుతున్న, హిందూ స్మశాన వాటికకు, తమ వంతు సహకారంగా, నిరంతరం చేప దుతున్న సామాజిక సేవాకార్యక్రమాలలో భాగంగా, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల వారు, లక్ష రూపాయల ఆర్థిక చేయూత ను అందించారు. లక్ష రూపా యల ఆర్థిక సహాయాన్ని, చెక్ రూపంలో, స్మశాన అభివృద్ధి కమిటీ చైర్మన్, రొటేరియన్ కర ణం శ్రీనివాసబాబు కి, రోటరీ ప్రతినిధులు అందజేశారు. కా ర్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వరరావు, నక్కల సురే ష్, పోలుదాసు రామకృష్ణ, బి. హేమంత్ కుమార్, యం.శ్రీనివా సరావు, డా. ఐ.బాబూరావు, డి.వి. సురేష్, వలివేటి మురళీ కృష్ణ, యం.వి.రమణారావు, శంభు ప్రసాద్, వి.మధు, తన్నీ రు ప్రసాద్, రాము, టి.మాధవ రావు, స్మశాన అభివృద్ధి కమిటీ సభ్యులు, రోటరీ సభ్యులు పా ల్గొన్నారు.

# కోరీడ్ సమస్త ఆధ్వర్యంలో ఘనంగా ఫ్రీ క్రిస్మస్ వేడుకలు







**కావలి పెన్ పవర్ డిసెంబర్ 17**

కావలి పట్టణంలో స్థానిక వెంగళరావు నగర్ బాపూజీ కాలనీలో కొరిడ్ సంస్థ ఆధ్వర్యంలో పేద ప్రజలకు కావలి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో కూడా ఈ సంస్థ తరఫున పేదవారికి ఉచితంగా కుట్టు శిక్షణ, వైద్య సేవలు , విద్య, కొన్ని సంవత్సరాలుగా నిర్వాహకులు జైపాల్ నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం క్రిస్మస్ దినాల్లో ఫ్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న వితంతువులు సుమారు 150 మందికి చీరలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొరిడ్ సమస్త అసోసియేషన్ డైరెక్టర్ రావెల అనురాగ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి కొరిట్ సంస్థ తరపున ఏదో ఒక విధంగా సహాయ సహకారాలు అందించాలనే లక్ష్యంతో ఈ సమస్త ను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి పేదవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి రెవరెండ్ ఆనంద్ అనంతపురం నుండి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అనంతరం క్యాండిల్స్ సర్వీస్ క్రిస్మస్ కేకు కట్ చేసి అక్కడ ఉన్న వారందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కోరీడ్ సమస్త సూపర్వైజర్ దంతం సునీల్ రాజ్, మరియు కోరీడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నై పాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**కావలి పెన్ పవర్ డిసెంబర్ 17**

కావలి రూరల్ మండల పరిధిలోని చెన్నై పాలెం, పెద్ద పట్టపాలెం, గ్రామలలో మంగళ వారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉద్యాన శాఖ అధికారిని సుధామయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యాన శాఖ లో అమలు అవుతున పథకాలు 40 శాతం రాయితీ తో కొత్త పండ్ల తోటలు, పూల సాగు , 50 శాతం రాయితీ తో షేడ్ నెట్ మరియు పాలి హౌస్ నిర్మాణాలు, 35 శాతం రాయితీ తో కలెక్షన్ సెంటర్ మరియు కోల్డ్ రూమ్స్ ఏర్పాటు గురించి రైతులకు వివరించడం జరిగింది. అలాగే సూక్ష్మ నీటి పారుదల శాఖ లో అమలు అవుతున్న సూక్ష్మ నీటి పథకాలు డ్రిప్, రయిన్ పోర్ట్ మరియు స్ప్రింకలర్ వాటి రాయితీ ల గురించి వివరించారు. రబీ లో వేసే ప్రతి పంటను ఈ క్రాప్ చేయించుకోవాలని సూచించారు. ప్రతి రైతు మామిడి పంటకు ఎకరాకు 2,250 కట్టి ఇన్సూరెన్స్ చేయించుకున్న అధిక తేమ అధిక ఉష్ణోగ్రత ఎదురు గాలులు వలన పంట నష్ట పోతే ఎకరకి అయిన నష్టం బట్టి 4,5000 దాకా నష్ట పరిహారం అందుతుంది అని క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కావ్య, మరియు రైతులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్యను అధిగ మించేందుకు నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

**ఎమ్మెల్యే కొండయ్య, టిడిపి అధికార ప్రతినిధి మహేంద్ర నాథ్ లకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు.**



**చీరాల, డిసెంబర్ 17, పెన్ పవర్**

చీరాల మున్సిపల్ పరిధి లోని జవహర్ నగర్, విజిలీ పేట ప్రాంత ప్రజలు, విద్యుత్ సరఫరా సరిగా లేక, లోవోల్టేజ్ సమస్యతో ఇబ్బంది పడుతు న్నారని తెలిసి, ఎమ్మెల్యేమద్దు లూరి మాలకొండయ్య ఆదేశానుసారం, చీరాల అధికార ప్రతి నిధి డాక్టర్ మహేంద్రనాథ్ చౌర వతో, టిడిపి యువ నేత వల్లె పు వేణు బాబు ఆధ్వర్యంలో, కొత్త ట్రాన్స్ ఫార్మర్ ను, ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. లో వోల్టేజ్ సమస్యను అధిగ మించేందుకు, స్పందించి ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం ప ట్ల హర్షం వ్యక్తంచేస్తూ, స్పందిం చిన ఎమ్మెల్యే కొండయ్య, చొర వ చూపిన టిడిపి అధికార ప్రతినిధి మహేం ద్రనాథ్‌లకు, ఆ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో చీరాల ఎలక్ట్రికల్ డి.ఈ.జాన్ థామస్, టిడిపి నాయకులు వల్లెపు వేణు బాబు, మసనం రాజు, టిడిపి నాయకులు, కా ర్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు టీడీపి కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు...

**హాజరు కానున్న ప్రత్తిపాటి పుల్లారావు**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 17**

పట్టణంలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో బుధవారం సాయంత్రం 6. గంటలకు సెమీ క్రిస్మస్ వేడుకలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటన లో తెలిపారు ఈ క్రిస్మస్ వేడుకలకు మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రేమ విందును స్వీకరించాలని కోరారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కరణం బలరామకృష్ణమూర్తి

**చీరాల, డిసెంబర్ 17, పెన్ పవర్**

ఒంగోలులోని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన, అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమానికి, చీరాల మాజీ శాసనసభ్యులు కరణం బలరా మకృష్ణమూర్తి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్య క్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్, ఒం గోలు మేయర్ సుజాత, స్థానిక నాయకులు, పట్టణ ప్రముఖు లు,తదితరులు పాల్గొన్నారు.



# అధ్యాపకుల సమస్యలు తప్పక పరిష్కరిస్తా..!

**రాష్ట్ర అధ్యక్షులు రాఘవరెడ్డి స్పష్టం**



**పలమనేరు డిసెంబరు 17,(పెన్ పవర్):**

రాష్ట్ర అధ్యాపకుల సమస్యలు తప్పక పరిష్కరిస్తానని రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల అధ్యక్షులు ఎమ్.రాఘవరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని వరచెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాలో ప్రిన్సిపాల్ డా.ఎం. వేంకటేశులు మరియు అధ్యాపకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాలల రాష్ట్ర అధ్యక్షులు డా.ఎం. రాఘవరెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. అధ్యాపకుల సమస్యలను తన శాయశక్తులా అందరి సహకారంతో పరిష్కరిస్తానని మరియు అతిధి అధ్యాపకులకు సంబంధించిన సమస్యలను చెప్పగా వాటి పరిష్కారం దిశగా నా సహాయం తప్పక అందిస్తామని పేర్కొన్నారు.ఇందులో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వేంకటేశులు,జి.సి.టి.ఏ.జిల్లా అధ్యక్షులు డా.ఇ.వాసు,సీనియర్ అధ్యాపకులు డా.చిదంబరం,డా. నందీశ్వరయ్య ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసు వ్యక్తి ప్రభాకర్ హత్య..

**శ్రీకాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 17**



వ్యక్తి కనబడటం లేదని నమోదైన కేసులో ప్రభాకర్ హత్యకు గురైనట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు. గత నెల 25వ తేదిన ప్రభాకర్ అనే వ్యక్తి కనబడుటలేదని అతని భార్య అయిన సుధా శ్రీకాళహస్తి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని, దానిపైన మెన్ మిస్సింగ్ కేసు నమోదు పరిచి దర్యాప్తు చేస్తూ ఉండగా దర్యాప్తులో భాగంగా మంగళవారం ఉదయం 8 గంటలకు సదరు తప్పిపోయిన ప్రభాకర్ అనే వ్యక్తిని ఏర్పేడు మండలం పల్లం గొల్లపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ అతని బావ సుబ్రహ్మణ్యం, వెంకటేష్ యొక్క అల్లుడు హేమంతులు, వెంకటేష్ యొక్క భార్య వసంతతో తప్పిపోయిన ప్రభాకర్ అనే వ్యక్తి అక్రమ సంబంధం పెట్టుకున్నాడని కారణంతో అతడిని చంపి పల్లం గొల్లపల్లి గ్రామ సమీపమున నీటి కుంటలో పూడ్చి పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు ఏర్పేడు మండలం తాసిల్దారు వారు సమక్షంలో ఇద్దరు డాక్టర్లు పంచనామా, పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా

# డి.సి కమిటీలు పనిచేయాలి

**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**-నాలుగు డి.సి కమిటీ సంఘాలకు మంత్రి గొట్టిపాటి శుభాకాంక్షలు.**

**పెన్ పవర్, డిసెంబర్ 17, అద్దంకి**

రైతుల సంక్షేమమే లక్ష్యంగా వారి ఆకాంక్షల మేరకు పనిచేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.గత ప్రభుత్వ హయాంలో కీలకమైన జలవనరులశాఖ రైతులకు దూరమైందని, పనుల గుర్తింపు, నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం లేకుండా పోయిందన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని నాలుగు డిస్ట్రిబ్యూషన్ కమిటీలకు నేడు ఎన్నిక జరుగగా జె.పంగులూరు మండల డి.సి ఛైర్మన్ గా కుక్కపల్లి ఆంజనేయులు, వైస్ చైర్మన్ గా ధూళిపాళ్ల వీరాస్వామి,అద్దంకి డి.సి ఛైర్మన్ గా బండారుపల్లి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ గా పేరయ్య ,సంతమాగులూరు డి.సి ఛైర్మన్ గా కామాను శ్రీనివాసరావు వైస్ చైర్మన్ గా వల్లెం నరసింహ, కొమ్మాలపాడు డి.సి ఛైర్మన్ గా కంచెటి యలమంద

వైస్ చైర్మన్ గా కక్కెర సుబ్బారావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ లను మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందనలు తెలియజేశారు. కీలకమైన జలవనరులశాఖ గత ప్రభుత్వ హయాంలో రైతులకు దూరమైందని పనుల గుర్తింపు, నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం లేకుండా పోయిందన్నారు. సాగునీటి సంఘాల పునర్జీవంతో రైతుల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టవచ్చని అయన పేర్కొన్నారు.

**సాగుదారులకు దన్నుగా డి.సి కమిటీలు పనిచేయాలి**

రైతు ప్రయోజనాలే ధ్యేయంగా పనిచేసే డీసీలు కాల్వకట్టల రక్షణ, బలోపేతం ద్వారా గత ఐదేళ్లుగా పూడిపోయిన పంట కాల్వలు, పూడికతీత పనులు చేపట్టి సాగునీరు చివరి భూములకు చేరే విధంగా కార్యాచరణ అమలు చేయాలన్నారు. భారీ వర్షాలు, వరదల సమయంలో కాల్వ కట్టలకు గండి పడకుండా పర్యవేక్షించడం ద్వారా పంట నష్టాన్ని చాలా వరకు నియంత్రణ చేయవచన్నారు. కల్వర్టుల మరమ్మతులు, కొత్తవాటి నిర్మాణం చేపట్టడంలో డి.సి కృషి ఎంతైనా ఉంటుందని కొత్తగా ఎన్నికైన సాగునీటి సంఘం డి.సి కమిటీలు రైతుల సంక్షేమమే లక్ష్యంగా వారి ఆకాంక్షల మేరకు పనిచేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు.

## ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్యం అందించండి

**ఏపీసాక్స్ జేడీ మంజుల**



**శ్రీకాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 17.**

ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మంజుల ఐసీటీసీ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆమె స్థానిక శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఎయిడ్స్ బాధితులు, హెచ్ఐవి నియంత్రణ కోసం నిర్వహిస్తున్న ఐసీటీసీ, పీపీటీసీ, ఏఆర్టీ ప్లస్, కేంద్రాలను పరిశీలించారు. ఎయిడ్స్ బాధితుల సంఖ్యపై ఆరా తీశారు. వారికందుతున్న వైద్యం, కౌన్సిలింగ్, ఎన్జీవోల సహకారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎన్జీవోల సహకారంతో ఎయిడ్స్ బాధితులను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వారికి సరైన చికిత్స, కౌన్సిలింగ్ అందిస్తే హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టొచ్చని సూచించారు. ఎయిడ్స్ రోగుల వివరాలు, చికిత్సను గోప్యంగా ఉంచుతూ వారి నడవడిక, కదలికలను గమనించాలని తెలియజేశారు. అనంతరం ఐసీటీసీ, పీపీటీసీ, ఏఆర్టీ కేంద్రాల పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. షేర్ ఇండియా ఎన్జీవో సంస్థ నిర్వాహకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ మధు, డిప్యూటీ పిఎమ్ఓ జేబు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు




**కావలి పెన్ పవర్ డిసెంబర్ 17**

పట్టణంలోని క్రిస్టియన్ పేట మొదటి వీధిలో ఉన్న చర్చి ఆవరణంలో మంగళవారం సార్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి. నిర్మల్ కుమార్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రస్తుతం మాదక ద్రవ్యాల ప్రభావం యువత మీద ఎంతో చెడు ప్రభావాన్ని చూపిస్తుందని కాబట్టి మాదక ద్రవ్యాల ను ఉపయోగించే యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని వారు తెలిపారు. మాదక ద్రవ్యాల గురించి పూర్తిగా వివరించారు. అనంతరం క్యాన్సర్ హాస్పిటల్ పిఆర్ఓ కన్యాకుమారి మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వలన వచ్చే ప్రమాదాన్ని వివరించారు. ఈ కార్యక్రమ అనంతరం వందమంది కి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సార్ట్స్ స్వచ్ఛంద సేవ సంస్థ సూపర్వైజర్ బెనోమి, హిజ్రాలు పాల్గొన్నారు.

# నష్ట పోయిన ప్రతి ఎకరాకు, నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలి

### వ్యవసాయ అధికారులతోసమీక్షా సమావేశం

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 17**

ఇటీవల కురిసిన తుఫాన్ల కారణంగా గిద్దలూరు నియోజకవర్గంలో రైతులకు జరిగిన పంట నష్టం పై గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వ్యవసాయ అధికారులతో మంగళవారం సాయంత్రం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఏఏ మండలంలో ఎంత మేరకు పంట నష్టం జరిగింది, ఏఏ పంటలు నీట మునిగాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో పంట నష్ట పోయిన రైతులను వివరాలు సేకరించి, నష్టపోయిన ప్రతి ఎకరాకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు నష్టపోయిన రైతులను ఆదుకోవటం లో ఎన్డీయే ప్రభుత్వం యొక్క బాధ్యత గా తీసుకుందన్నారు. గ్రామాల్లోని రైతులకు వ్యవసాయ అధికారులు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించే పథకాలను తెలియచేస్తూ, పంటలఅధిక దిగుబడి వచ్చేందుకు తగిన సూచనలిస్తూ రైతులకు సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బాలాజీ నాయక్, మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ రెడ్డి, రఫీక్, మెర్సీ, స్వరూప, మహమ్మద్, రాజశ్రీ, విష్ణుప్రియ, శ్వేతా, మహబూబ్ బాషా తదితరులు పాల్గొ న్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు



**కొనకనమిట్ల పెన్ పవర్ డిసెంబర్ 17**

కొనకనమిట్ల మండలంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రెండవ రోజు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఈశ్వరమ్మ మాట్లాడుతూ..గ్రామ సభలు నిర్వహణపై అవగాహన కల్పించారు. గ్రామాల సుస్తిరాభివృది కోసం చేపట్టాల్సిన పనులను గ్రామాసభలో ఆమోదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి జి.శ్రీదేవి,సర్పంచ్,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పొలంపిలుస్తుంది కార్యక్రమంలో మిరప, కంది పంటలను సందర్శించిన ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు

**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 17**

మంగళవారం మార్కాపురం మండలంలోని గోగులదిన్నె, రాయవరం గ్రామాల యందు ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోగులదిన్నె గ్రామంలో మిరప పంటను, రాయవరం గ్రామంలో కంది పంటను రైతులతో కలిసి సందర్శించడం జరిగింది. మిరపలో వచ్చే తెగుళ్లు, పురుగుల గురించి వాటి నివారణ గురించి, కందిలో మారుకా మచ్చల పురుగు దాని నివారణ గురించి తెలియజేసారు. తదుపరి గోగులదిన్నె, రాయవరం గ్రామాల యందు గ్రామసభ నిర్వహించి రబీలో సాగుచేసిన పంటలను ఈ-పంట లో నమోదు చేపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోగులదిన్నె, రాయవరం వీ.ఏ.ఏ లు శివకుమార్, వెంకటేశ్వర్లు మరియు ఆ గ్రామల రైతులు పాల్గొన్నారు.



# మార్కాపురం డివిజన్ పోలీస్ డిపార్ట్మెంట్ వారికి అత్యాధునిక డ్రోన్ పరికరం బహుకరించిన కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ అధినేత డా. కందుల గౌతమ్ నాగి రెడ్డి





**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 17**

కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ అధినేత డా కందుల గౌతమ్ నాగి రెడ్డి గారు సుమారు 2 లక్షల ఖరీదు చేసే అత్యాధునిక 3% డ్రోన్ పరికరాన్ని ఆంధ్రరాష్ట్రముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు గారి విజన్ స్పూర్తితో , నవ్యఆంధ్ర కోసం విన్నూతనమైన ఆలోచనసరళితో ప్రేరేపణపొంది, మన ప్రకాశం జిల్లా ఎస్.పి (సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ) శ్రీ ఏ.ర్ దామోదర్ గారి నాయకత్వంలో వారి మార్గదర్శత్వంలో ఎస్ .పి కార్యాలయము నందు ఈ రోజు 17.12.24 న ప్రకాశం జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ వారి జిల్లా క్రైమ్ సదస్సులో భాగంగా ప్రత్యేకంగా జిల్లా పోలీస్ యంత్రాంగం అందరి సమక్షంలో మార్కాపూర్ సర్కిల్ డి.ఎస్ .పి నాగరాజు , సీ.ఐ సుబ్బా రావు , మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్లు , ఎస్.ఐ లు అందరూ పాల్గొనగా 3% డ్రోన్ బహుకరించడం జరిగింది . ఎస్.పి శ్రీ ఏ.ర్ దామోదర్ అత్యాధునిక ఈ డ్రోన్ వల్ల చాల ఉపయోగాలుంటాయని తెలియజేసారు , దీంట్లో కెమెరా అనుసంధానమైన రికార్డింగ్ సౌకర్యం , ఈదురుగాలు తట్టుకుని ,వర్షంలో కూడా చాల ఎత్తుకు ఎగరగలిగే సామర్థ్యం , కిలోమీటర్ల దూరం ప్రయాణించగలిగే బాటరీ సామర్థ్యం ఉన్నాయని తెలిపారు. అత్యాధునిక ఈ డ్రోన్ వల్ల ట్రాఫిక్ వ్యవస్థ సరళీకృతం చేయడం , ట్రాఫిక్ జామ్ కంట్రోల్ చేయటంలో , పోలీస్ బందోబస్తు ఏర్పాటులో సమస్యలను అధిగమించడం , విగ్రహాల ఊరిగింపుల్లో ఎంతో ఉపయోగమని, దొంగతనాలను అరికట్టడంలో, ఆకతాయిలను నిలువరించడంలో , పొలాల్లో మరియు నిషేధిత ప్రాంతాల్లో తాగుబోతులను అరికట్టడంలో , కాలేజి పిల్లలు తప్పుడు దారిలో ప్రయాణించడంలో అరికట్టడం , డ్రగ్స్ , గంజాయి కంట్రోల్ చేయడంలో , కొండల్లో గుట్టలో మద్యం సేవించడం , అసాంఘికార కార్యక్రమాలు, గంజాయి సేవించడం మరియు యాంటీ సోషల్ ఆక్టివిటీస్ అరికట్టడంలో చాల ఉపయోగపడుతుందని తెలియజేసారు . సీ.ఐ సుబ్బా రావు మాట్లాడుతూ క్రైమ్ రేట్ కంట్రోల్ చేయడంలో పట్టణాల్లో పల్లెటూర్లలో కూడా డ్రోన్ వాడతామని , డ్రోన్ వాడకంలో పోలీస్ వారందరూ నిష్ణాతులుగా ట్రైనింగ్ పొందారని తెలియజేసారు .ఈ సంధర్భంగా కందుల గౌతమ్ నాగి రెడ్డి మాట్లాడుతూ సమాజసేవా కార్యక్రమాల్లో మా కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని , గతంలో పోలీస్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో మార్కాపూర్ డివిజన్ లో 500 మందికి ఉచితంగా గ్రహణ మొర్రి ఆపరేషన్లు చేశామని గుర్తుచేసుకున్నారు. ఎస్ .పి శ్రీ దామోదర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మార్కాపురం పట్టణంలో 5%, 10% రన్ నిర్వహిస్తామని , డ్రగ్స్ రహిత సమాజం , డ్రగ్స్ మరియు గంజాయి వాడకం వల్ల అనర్ధాలు , సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు నిర్వహిస్తామని తెలియజేసారు . ఈ సందర్భంగా ఎస్ .పి శ్రీ దామోదర్ , ఎస్ .పి శ్రీ నాగేశ్వర్ రావు, మార్కాపూర్ డి.ఎస్ .పి నాగరాజు , సీఐ సుబ్బా రావు డా . కందుల గౌత నాగి రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదములు తెలియజేసారు.

# ఘనంగా షర్మిలమ్మ జయంతి వేడుక



**ఒంగోలు పెన్ పవర్ డిసెంబర్ 17**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్టింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన కార్యకర్తలకు, నాయకులకు సంతనూతలపాడు మండల పార్టీ అధ్యక్షుడు యలమందా రెడ్డి ఆద్వర్యంలో భారీ ఎత్తున బాణసంచా కాల్చి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్చార్జి పాలపర్తి విజేష్ రాజ్; మాట్లాడుతూ వైయస్ షర్మిలా రెడ్డి ప్రజాసమస్యలపై గళం విప్పుతూ,ప్రజాసేవకులకి స్ఫూర్తిగా నిలుస్తున్నారని,స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజలకు మరింత సమీపంగా ఉండే నాయకత్వాన్ని అందిస్తున్నారని,షర్మిలమ్మ నాయకత్వంలో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని విజేష్ అన్నారు. సామాన్య ప్రజల కష్టాలను అర్థం చేసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకురాలిగా,సంతనుతలపాడు నియోజకవర్గం ప్రజల తరపున షర్మిలమ్మకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ వైయస్ షర్మిలా రెడ్డిరాష్ట్ర సమస్యలపై నిజమైన పోరాటం చేస్తూ, కాంగ్రెస్ పార్టీని పునరుద్ధరించే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నారని,రైతులు, నిరుద్యోగులు,మహిళలు, యువత తదితర వర్గాలకు న్యాయం చేసే విధంగా ఆమె చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. షర్మిలమ్మ స్ఫూర్తితో ప్రతి కార్యకర్త కొత్త ఉత్సాహంతో పనిచేస్తున్నరాన్నారు. రాజశేఖర్ రెడ్డి సేవా దృక్పథాన్ని అనుసరిస్తూ,రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ని ముందుకు నడిపిస్తున్నారని,ఇదే స్ఫూర్తి తో మనం రాబోయే ఎన్నికల్లో విజయాన్ని సాధించాల్సిన సమయం దగ్గరపడిందన్నారు. పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే నాయకత్వం షర్మిలా రెడ్డి దగ్గర మాత్రమే ఉందని,రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుస్తున్న షర్మిలమ్మ పోరాటం ప్రజల కోసం కృషి చేయాలనే నిబద్ధతను స్పష్టంగా చూపిస్తుందని"ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన రాజశేఖర్ రెడ్డి పాలన,ఆశయాలను కొనసాగించడమే లక్ష్యంగా షర్మిలమ్మ రాజకీయ ప్రయాణం కొనసాగుతుందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే షర్మిలమ్మ ప్రధాన లక్ష్యం,అదే దేశ ప్రజల ఆకాంక్ష,కాంగ్రెస్ పార్టీని పునరుద్ధరించడమే కాకుండా, ప్రజల సంక్షేమానికి నూతన అజెండాను అమలు చేయడంలో ఆమె సఫలమవుతున్నారన్నారు. ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ షర్మిలమ్మ నాయకత్వం పునరుద్ధరణతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పూర్వ వైభవాన్ని తిరిగి పొందనుందని,కూటములకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న నేత షర్మిలమ్మఅన్నారు. రాబోయే ఎన్నికల్లో యువత,రైతులు, మహిళల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని,షర్మిలమ్మ సేవా దృక్పథం ప్రతి కార్యకర్తకు మార్గదర్శకంగా మారిందని,రాజకీయాల్లో నైతికతను,ప్రజాసేవను ప్రాధాన్యం ఇచ్చే విధంగా ఆమె పనిచేస్తుందన్నారు. ఈ కర్యక్రమంలో రాష్ట్ర అసంఘటిత కార్మికులు,ఉద్యోగుల కాంగ్రెస్ ఛైర్మన్ కైపు వెంకట కృష్ణా రెడ్డి, బాపట్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు స్వర్ణ కృష్ణయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్మల సుబ్బారావు, సంతనూతలపాడు మండల అధ్యక్షులు దుంప యలమన్దా రెడ్డి,చీమకుర్తి మండల అధ్యక్షులు వేల్పుల వెంకటేశ్వర్లు, గోగులమూడి అంజయ్య,సుబ్బారావు, చిరంజీవి,విద్యాసాగర్,రమేష్, సోషల్ మీడియా సుధీర్ పాల్గొన్నారు.



# మార్కాపురం నియోజకవర్గంలోని పేదలకు సొంత ఇంటి కల నెరవేరస్తాం

### - మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి







**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 17**

మార్కాపురంలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్-2 లో నిలిచిపోయిన గృహాల పునరుద్ధరణకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శ్రీకారం చుట్టారు. మంగళవారం కాలనీలోని లబ్ధిదారుల ఎమ్మెల్యే గారు సమావేశమయ్యారు. త్వరలో కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పన కోసం 40 కోట్లు నిధులు మంజూరు కాబోతున్నాయన్నారు. గతంలో ఉన్న గృహాల స్కీం ను రద్దు చేసి కొత్త స్కీంలో గృహాలు నిర్మించుకునేలా చేస్తామన్నారు. దీని కోసం అప్పట్లో తీసుకున్న మొదటి దశ నిర్మాణ బిల్లు నగదును చెక్కిస్తే కొత్తం స్కీం లో చేరొచ్చన్నారు. సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా నారాయణ రెడ్డి తెలిపారు. రాబోయే రోజుల్లో మార్కాపురం జిల్లా అయితే ఈ కాలనీ రూపు రేఖలే మారుతాయి అన్నారు. గత ఐదేళ్లు వైకాపా ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పై పూటకో అబద్ధపు మాటలు చెప్పి కాలం వెల్లబుచ్చారన్నారు. ఇటీవల కూడా జరిగిన సమావేశంలో ప్రాజెక్టు పూర్తి అయిందని వైకాపా అధినేత జగన్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. పునరావాస కాలనీలకు డబ్బులు చెల్లించని నువ్వు ప్రాజెక్ట్ పూర్తి చేశామని ఎలా చెబుతున్నావని విమర్శించారు.

# భాస్కర్ రావు కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత

**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 17**

టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ కాంట్రాక్టు లెక్చరర్ ఛాత్రాసి భాస్కర్ రావు ఇటీవల అకాల మరణం చెందిన సంగతి తెలిసిందే. మంగళవారం కుటుంబ సభ్యులకు కళాశాల ప్రిన్సిపాల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అధ్యాపక బృందం అందరితో కలిపి, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేయుచున్న ప్రిన్సిపల్, అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది నుండి వసూలు చేయబడిన 3,36, 600 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ వారి కూతురి పేరు మీద ఐదు సంవత్సరములకు ఫిక్స్ చేయించి అందజేశారు. ప్రిన్సిపల్ వారికి కళాశాల నుండి మా నుండి మీకు ఎటువంటి అవసరం ఉన్న నిర్భయముగా సమాచారం అందించమని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఇంతటి అమౌంట్ మొత్తమును సమకూర్చటానికి సహకరించిన చుండూరు బాబురావు హజరత్తయ్య కాశీ రత్నం అధ్యాపక అధ్యాపకేతర బృందానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది భాస్కర్ రావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కళాశాల బృందానికి సహకారం అందించుటలో కృషి చేసిన అందరికీ ధన్యవాదములు తెలిపారు.



## నడవడానికి వీలులేక నిస్సహాయస్థితిలో ఉన్న వీరశేఖర్ కి ట్రై సైకిల్ పంపిణీ

అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ గిద్దలూరు కు చెందిన శేఖర్ కు ట్రై సైకిల్ పంపిణీ

అమ్మ ఫౌండేషన్ టీం సభ్యుల సహకారంతో 10వ ట్రై సైకిల్ పంపిణీ



గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 17

ఆనారోగ్యరీత్యా ఏర్పడిన సమస్యల కారణంగా ఇటీవల కాళ్లకు ఆపరేషన్ జరిగి పూర్తిగా నడవలేని నిస్సహాయ స్థితిలో ఉన్న గిద్దలూరు పట్టణానికి చెందిన రాచకొండ వీరశేఖర్ కు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ట్రై సైకిల్ పంపిణీ చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు గిద్దలూరు చెందిన రాచకొండ వీరశేఖర్ కు ఏర్పడిన అనారోగ్య సమస్యల కారణంగా వైద్యులు ఆయన కాళ్ళకు ఆపరేషన్ చేశారు అయితే వీరశేఖర్ కొంతకాలం పాటు స్వతహాగా నడవలేని స్థితిలో ఉన్నారు అతనికి ఇతరుల సహాయం లేదా ట్రై సైకిల్ అవసరం ఉన్నదని అప్పట్లో వైద్యులు తెలిపారని చెప్పారు ఆ మేరకు వీరశేఖర్ స్వతహాగా నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు అన్న విషయాన్ని స్నేహితుల ద్వారా తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ వారి టీం కార్యవర్గ సభ్యుల సహకారంతో ట్రై సైకిల్ కొనుగోలు చేసి బాధితుడు వీరశేఖర్ కు మంగళవారం అందజేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో రమారమి లక్ష రూపాయలు విలువగల పది ట్రై సైకిల్స్ కొనుగోలు చేసి ఇప్పటివరకు పదిమంది వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేశామన్నారు వికలాంగులతో పాటు ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి వారికి సహాయ సహకారాలు అందిస్తున్నామని వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు తన నిస్సాయ స్థితిని తెలుసుకొని తనకు ట్రై సైకిల్స్ పంపిణీ చేసిన అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కు , వారి టీం సభ్యులందరికీ వీరశేఖర్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ పందన బోయిన భూపాల్ , సభ్యులు బోనేని అనిల్ కుమార్ , బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయాలి

యూటీఎఫ్ ,ఎస్ ఎఫ్ ఐ కమిటీ



గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 17

డిసెంబర్ 22వ తేదీన గిద్దలూరు లో సాయి చైతన్య డిగ్రీ కాలేజీ లో 10వ తరగతి విద్యార్థులకు ప్రజ్ఞా వికాస పరీక్ష నిర్వహిస్తున్నట్లు దానికి సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం రిటైర్డ్ హెడ్మాస్టర్ రాంభూపాల్ రెడ్డి.జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషన్ రెడ్డి లు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐజిల్లా కార్యదర్శి సి హెచ్.వినోద్ గిద్దలూరు పట్టణ కార్యదర్శి డి. తేజ , అరోణ్,అంజన్ కుమార్, యువరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటాలే కాకుండా విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడాన్ని అభినందనీయమన్నారు. 10వ తరగతి విద్యార్థులు బాగా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కోరారు దానికి ఈ పరీక్ష బాగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు మండల స్థాయి విజేతలకు బహుమతులు ప్రధానంచేసి ప్రోత్సహిస్తామని, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

# భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

## రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.బాల వీరాంజనేయ స్వామి







ఒంగోలు పెన్ పవర్ డిసెంబర్ 17

మీ భూమి మీ దగ్గరే ఉండాలన్న లక్ష్యంతో ప్రతి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సు లకు శ్రీకారం చుట్టి ప్రభుత్వం యంత్రాంగం మీ దగ్గరకే వచ్చి మీ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని మంత్రి డోలా అన్నారు.మంగళవారం టంగుటూరు మండలం, వల్లూరు గ్రామంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి హాజరై ప్రజలనుంచి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రజలనుంచి వస్తున్న వినతుల్లో ఎక్కువ భాగం భూ సమస్యలేనని చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీసర్వే ప్రక్రియలో పలు లోపాలు చోటు చేసుకున్నాయని,దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని,ఇది గొప్ప సదవకాశామని,దీనిని వినియోగించుకోవాలని కోరారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం జరిగిందని ఈ రెవెన్యూ సదస్సులకు రెవెన్యూ అధికారులతో పాటు అనుబంధంగా వున్న దేవాదాయ,ఫారెస్ట్,సర్వే ల్యాండ్ రికార్డ్స్ తదితర సంబంధిత శాఖల అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుచున్నదన్నారు.ఈ నెల 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.జిల్లాలో 18240 ఎకరాలు ఫ్రీ హోల్డ్ చేసి రిజిస్ట్రేషన్ చేసినట్లుగా, అక్రమాలు జరిగినట్లుగా పిర్యాదులు రావడం జరిగిందన్నారు.భూ యజమానులకు హక్కు కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతీ అర్జీకి రసీదును అందజేస్తామన్నారు.చిన్న సమస్యపైన కూడా అర్జీ అందజేయవచ్చునని చెప్పారు.సదస్సులు ముగిసిన 45 రోజుల్లోగా వచ్చిన వినతులను పరిష్కరిస్తామని తెలిపారు.జనవరి మొదటి వారంలో కొండపి,గిద్దలూరు నియోజక వర్గాల్లో జరిగే రెవెన్యూ సదస్సులకు రెవెన్యూ శాఖ మంత్రి సీసీఎల్ఏ అధికారులు హాజరుకానున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు.ఈ సదస్సులు.గ్రామీణ ప్రజలకు, రైతులకు గొప్ప సదవకాశామని,ఈ సదస్సులను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగించుకోవాలని మంత్రి కోరారు.అనంతరం మంత్రి గ్రామసభ వద్ద ఏర్పాటు చేసిన అర్జీ నమోదు కౌంటర్, రెవెన్యూ రికార్డుల కౌంటర్, రెవెన్యూ శాశ్వత రికార్డుల కౌంటర్లను పరిశీలించారు. సచివాలయం రికార్డ్ లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న,మండల ప్రత్యేక అధికారి సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్,తహసిల్దార్ ఆంజనేయులు,వివిధ శాఖల మండల అధికారులు, ప్రజాప్రతినిధులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొమరోలులో ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం

మండల పెన్షనర్ల సంఘ కార్యాలయంలో నిర్వహించిన దినోత్సవం.

అధిక సంఖ్యలో హాజరైన వివిధ ప్రభుత్వ శాఖల పెన్షనర్లు.

పెన్షనర్ల హక్కుల సాధన కృషి చేసిన డిఎస్.

నకారా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పెన్షనర్లు.

డిఎస్ నకారా సేవలను కొనియాడిన మండల పెన్షనర్ల సంఘం నేతలు.

సీనియర్ పెన్షనర్లకు ఘన సన్మానం.





కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 17

జాతీయ పెన్షనర్ల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం కొమరోలు లోని మండల పెంచిన సంఘ కార్యాలయంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఆ కార్యక్రమానికి మండల పెన్షనర్ల సంఘం గౌరవాధ్యక్షులు నాదెళ్ల పెద్ద సుబ్బరాయుడు ,మండల పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, కోశాధికారి మునగనూరి సుబ్బరామయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా పెన్షనర్ల హక్కుల కోసం పోరాడి విజయం సాధించిన డిఎస్ నకారా చిత్రపటానికి పెన్షనర్ల సంఘ నేతలు, పెన్షనర్లు పూలమాలవేసి నివాళులర్పించారు .ఆ సందర్భంగా సంఘ గౌరవ అధ్యక్షులు నాదెళ్ల పెద్ద సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు దాదాపు తమ జీవితకాలమంతా ప్రభుత్వానికి సేవలు అందిస్తున్నారని, అలాంటి వారికి పదవి విరమణ చేసిన తరువాత వృద్ధాప్యంలో ప్రభుత్వపరంగా సహాయం అందవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం ఉండేది కాదని, దీనితో ఉద్యోగ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు వృద్ధాప్యంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు మానసిక ఒత్తిడిలకు గురి అయ్యే వారిని తెలిపారు. అయితే పదవి విరమణ చేసిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులు వృద్ధాప్యంలో ఎదుర్కొంటున్న అనేక మానసిక, శారీరక ఆర్థిక ,ఆరోగ్యపరమైన సమస్యలను గుర్తించిన డీఎస్ నకారా, పదవి విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు తప్పనిసరిగా పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ న్యాయ పోరాటాలు సాగించారు. ఆయనకు సుప్రీంకోర్టు న్యాయవాది చంద్రచూడ్ కూడా అండగా నిలిచి ఆయన పోరాటానికి మద్దతు ప్రకటించడమే కాకుండా పెన్షనర్ల సంఘం తరఫున కోర్టులో వాదించి కేసు గెలిచారన్నారు .అలాంటి మహనీయుల పోరాట ఫలితం కారణంగానే నేడు పదవి విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులందరూ నెలసరి పెన్షన్లు పొందుతూ ప్రశాంత జీవితం గడుపుతున్నారని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లు మానసిక ఒత్తిడిలను తగ్గించుకొని శేష జీవితం సుఖ సంతోషాలతో, దైవచింతనలతో గడపాలని కోరారు. సంఘ కోశాధికారి సుబ్బరామయ్య మాట్లాడుతూ మండలంలోని పెన్షనర్లు ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అంటూ, కార్యాలయానికి రావటం వలన కార్యాలయంలో చదివే దినపత్రికలు, పలు రకాల పుస్తకాలు ,ఆట వస్తువుల వలన పెన్షనర్లకు మానసిక ప్రశాంతత, ఏర్పడుతుందని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం వలన స్నేహ సంబంధాలు పెరుగుతాయని, అందువల్ల పెన్షనర్లందరూ ప్రతిరోజు పెన్షనర్ల సంఘ కార్యాలయానికి వచ్చి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మండల పెన్షనర్ల సంఘం మాజీ అధ్యక్షులు వెంగల రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి తోపాటు పలువురు నేతలు అధిక సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో సీనియర్ పెన్షనను సంఘ నేతలు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భోజన సౌకర్యాలు కల్పించారు.


## దిగవమెట్ట సమీపంలో నల్లమల ఘాట్లో ఆయిల్ ట్యాంకర్ బోల్తా

అటు వైపు ,ఇటువైపు

కిలోమీటర్ల మేరకు స్తంభించిన రాకపోకలు.

ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు

ఫైర్ ,పోలీస్ రంగప్రవేశం తో ట్రాఫిక్ క్లియర్





గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 17

గిద్దలూరు మండలం దిగువమెట్ట సమీపంలోని నల్లమల్ల అడవి ప్రాంతంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడిన సంఘటన. సోమవారం రాత్రి చోటు చేసుకుంది కర్నూలు నుంచి విశాఖపట్నంకు వస్తున్న (పెట్రో కెమికల్) ఆయిల్ ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడడంతో, కిలోమీటర్ల మేర సుమారు 6 గంటల పాటు రాకపోకలు స్తంభించాయి. వాహనదారులు ప్రయాణికులు ,తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మహానంది మండలం గాజులపల్లె మెట్ట నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారి లో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న గిద్దలూరు పోలీసులు, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ కు శ్రమించి లారీని పక్కకు జరిపి ఫైర్ ఇంజన్ ద్వారా వాటర్ తో రోడ్డు పై లీక్ అయిన ఆయిల్ కెమికల్స్ శుభ్రం చేసి వాహనాల రాకపోకలను పునరుద్ధించారు. అర్థరాత్రి నుంచి గిద్దలూరు- నంద్యాల వాహనదారులు రాకపోకలు సాగించారు.

## మార్కాపురంలో ఘనంగా షర్మిలారెడ్డి జన్మదిన వేడుకలు

మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 17

కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు మార్కాపురం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి గారు 51 వ జన్మదిన వేడుకలు ఈరోజు పట్నంలోని గడియారం స్తంభం సెంటర్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా సూచన మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనా మాట్లాడుతూ షర్మిలారెడ్డి పిసిసి అధ్యక్షులు అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలం పుంజుకుందని రాష్ట్రం వైసీపీ టీడీపీ జనసేన పార్టీ లు మూడు మోడీ తొత్తులని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ షర్మిలమ్మ నాయక త్వం లో ప్రతిపక్ష పాత్ర పోషిస్తుంది ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ సుభాని, అబ్దుల్ కపూర్, సయ్యద్ సమీమాన్, సయ్యద్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి తర్వాత నాగబాబు ప్రమాణం

**విజయవాడ, డిసెంబర్ 17, పెన్ పవర్:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ సీఎం చంద్రబాబుతో సమావేశమయ్యారు. సచివాలయంలో దాదాపుగా అరగంట పాటు సమావేశం జరిగింది. ఇందులో ప్రధానంగా రాజకీయ అంశాలపై చర్చించినట్లుగా తెలుస్తోంది. ఇటీవల రాజ్యసభ సభ్యులను ఖరారును చేసినప్పుడు జనసేన ప్రధాన కార్యదర్శి నాగేంద్ర బాబును మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లుగా ప్రకటించారు. నాగబాబు ప్రమాణ స్వీకార తేదీని ఖరారు చేసేందుకు పవన్ కల్యాణ్ చర్చించినట్లుగా తెలుస్తోంది. మంచి రోజులు చూసుకుని ఎప్పుడు ప్రమాణ స్వీకారానికి ఓకే అన్నా అప్పుడు గవర్నర్ కు సమాచారం పంపుతానని చంద్రబాబు సూచించినట్లుగా తెలుస్తోంది. సంక్రాంతి తర్వాత ప్రమాణ స్వీకారం చేసేందుకు నాగబాబు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే విషయం సీ?ఎం,డిప్యూటీ సీఎం మధ్య చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. అప్పుడే ఖరారు చేద్దామని చంద్రబాబు చెప్పినట్లుగా తెలుస్తోంది. నాగబాబుకు రాజ్యసభ సీటు వస్తుందని అనుకున్నారు. రాజీనామాల వల్ల ఖాళీ అయిన మూడు సీట్లలో ఒకటి జనసేనకు వస్తుందనుకున్నారు. కానీ రాజీనామా చేసిన ఆర్ .కృష్ణయ్య బీజేపీలో చేరడంతో ఆయనకే సీటివ్వాల్సి వచ్చింది.తాజా రాజకీయ అంశాలపైనా, కూటమి పార్టీల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్న నేతల అంశంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లుగా తెలుస్తోంది. వివాదాస్పద నాయకులను చేర్చుకుంటే అన్ని పార్టీల క్యాడర్ నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం కనిపిస్తున్నందున ఇప్పుడల్లా చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడమే మంచిదని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. వారు వైసీపీకి రాజీనామా చేసి కొంత కాలం సైలెంట్ గా ఉన్న తర్వాత పార్టీలో చేరే అంశంపై చర్చించవచ్చని అనుకుంటున్నారు. నాగబాబుకు కేబినెట్ లో చోటు ఖాయమమయింది. మంచి ముహూర్తం చూసుకుని రాజ్ భవన్ లో నాగబాబు చేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయిస్తారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. అయితే అందుకు ముహూర్తం మాత్రం ఇంకా నిర్ణయం



కాలేదు. మరో ఐదు నెలల్లో ఎమ్మెల్సీ పోస్టులు ఖాళీ అవుతున్నాయి. అందులో ఒకటి నాగబాబుకు ఫిక్స్ అయింది. అయితే ఎమ్మెల్సీ అయిన తర్వాత నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటారా? లేక ముందుగానే మంత్రిని చేసి తర్వాత ఎమ్మెల్సీని చేయాలా? అన్న విషయంపై ఆలోచించుకుని చెప్పాలని చంద్రబాబు పవన్ కల్యాణ్ కే వదిలేశారన్నది పార్టీ వర్గాల టాక్ కానీ దీనిపై కొంత ఆలోచన బయలుదేరిందంటున్నారు. ముందుగా మంత్రి పదవి చేపట్టి ఎమ్మెల్సీని చేస్తే కొంత వ్యతిరేకత వస్తుందా? రాదా? అన్న దానిపై పవన్ కల్యాణ్ పార్టీలోని కొందరు ముఖ్యులతో చర్చించినట్లు తెలిసింది. ఈలోపు టీడీపీపై గతంలో నాగబాబు చేసిన వ్యాఖ్యలను సోషల్ మీడియాలో విపరీతంగా కొందరు ట్రోల్ చేస్తున్నారు. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటే తప్పుడు సంకేతాలు పంపినవారమవుతామని టీడీపీ నేతలు అభిప్రాయపడినట్లు కూడా వార్తలు వచ్చాయి. కానీ టీడీపీ నేతలు,కార్యకర్తలు అసంతృప్తి వెళ్లగక్కినంత మాత్రాన చంద్రబాబు తన నిర్ణయాన్నివెనక్కు తీసుకోరు. యనమల వంటి వారు కూడా అసంతృప్తిని బహిరంగంగా లేఖ ద్వారా వెల్లడించింది ఇందుకేనా? అన్నఅనుమానాలు కూడా కలుగుతున్నాయిఅదే సమయంలో ఇంకా భర్తీ చేయాల్సిన నామినేటెడ్ పోస్టుల వ్యవహారంలోనూ ఇద్దరు నేతలు చర్చించినట్లుగా చెబుతున్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీతో పాటు బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన వారు కూడా కలసి పోటీ చేశారు. మంచి ఫలితాలు సాధించారు. వైసీపీ ఎన్నికల బహిష్కరణ చేయడంతో అన్నీ దాదాపుగా ఏకగ్రీవమయ్యాయి. త్వరలో జరగనున్ నసహకార సంఘాల ఎన్నికలు, అలాగే ఆ తర్వాత జరగనున్న పంచాయతీలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇలాగే సమన్వయంతో పని చేసి మంచి ఫలితాలు సాధించాలని అనుకున్నట్లుగా తెలుస్తోంది.

# టీడీపీకి దగ్గరవుతున్న జోగి...

**విజయవాడ, డిసెంబర్ 17, పెన్ పవర్:**ఉమ్మడి కృష్ణాజిల్లా నూజివీడులో చాలా ఆసక్తికర సంఘటన జరిగింది. వైసిపి కీలక నేత, మాజీ మంత్రి జోగి రమేష్ కూటమి నేతలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. మంత్రి పార్ధసారథితో కలిసి ఊరు మొత్తం ర్యాలీగా తిరిగారు. గౌత లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం సందర్భంగా టిడిపి నేతలతోపాటు వైసిపి నేత హాజరు కావడంపై ఒక్కసారిగా రాజకీయాల్లో చర్చ మొదలైంది.ఇప్పటికే పలువురు వైసిపి నేతలు 2024 ఎన్నికల ఫలితం తర్వాత జగన్‌కు బై బై చెప్పి కూటమి వైపు అడుగులు వేశారు. వారిలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య లాంటి వారు ఉన్నారు. ప్రస్తుతానికి ఏ పార్టీలోనూ చేరకపోయినా వైసీపీ నుంచి బయటకు వచ్చేసిన వాళ్ళలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, ఆళ్ళ నాని,గ్రంధి శ్రీనివాస్,రాపాక వర ప్రసాద్,వాసిరెడ్డి పద్మ లాంటి ప్రముఖులు ఉన్నారు. ఇక పార్ధసారథి, లావు శ్రీకృష్ణదేవరాయలు, వసంత కృష్ణ ప్రసాద్ లాంటి వారు ఎన్నికలకు ముందే జగన్‌కు టాటా చెప్పేసి కూటమి వైపు వచ్చేశారు. ఇప్పుడు జోగి రమేష్ కూటమినేతలతో కలిసి కనపడేసరికి ఏపీ పాలిటిక్స్‌లో కొత్త డిస్కషన్ మొదలైంది. సీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ కు అత్యంత విధేయుల్లో ఒకరిగా జోగి రమేష్ మెలిగారు. దానికి తగ్గట్టే ఆయనను మంత్రిని చేసిన జగన్ అప్పటి మైలాపురం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, జోగి రమేష్ మధ్య నెలకొన్న వివాదాల్లో ఇద్దరూ తన పార్టీ వారే అయినా జోగి రమేష్ వైపే నిలబడ్డారు. నూజివీడు నియోజకవర్గంలో గౌడ సామాజికవర్గం చాలా బలంగా ఉంటుంది. దాదాపు 30 వేల ఓట్లు ఉంటాయి. ఈ సామాజికవర్గం వారు అటు వైసీపీలో ఇటు టీడీపీలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అయితే.. సంఘం ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో టీడీపీకి సపోర్ట్ చేసేవారు టీడీపీ నేతలను ఆహ్వానించారు. వైసీపీకి సపోర్ట్ చేసేవారు.. జోగి రమేష్‌ను ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి వారు ఆహ్వానించినట్టు టీడీపీ, వైసీపీ నేతలు హాజరయ్యారు. దీనిపై వైసీపీ అభ్యంతరం వ్యక్తం చేయలేదు. కానీ.. టీడీపీ మాత్రం సీరియస్ అయ్యింది. ఒకవేళ ఆ కార్యక్రమానికి వెళ్లాల్సి వస్తే.. జోగి రమేష్ వెళ్లిపోయిన తర్వాతనో.. రాకముందో వెళ్లొచ్చు కదా అనే వాదనను స్థానిక టీడీపీ నాయకులు తెరపైకి తెస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల పార్టీకి నష్టం వస్తుందని.. బలమైన కేడర్ పార్టీకి దూరం అవుతుందని అభిప్రాయపడుతున్నారు.వసంత కృష్ణ ప్రసాద్ పార్టీ మారడం వెనక ఇది కూడా ఒక కారణం అని ఆయనే చెప్పుకొచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి చేశారన్న ఆరోపణ కూడా జోగి రమేష్ ఎదుర్కొంటున్నారు. దీనిపై నమోదైన కేసులో ఇప్పటికే పోలీసులు జోగి రమేష్‌ను విచారించారు. వీటన్నిటి నేపథ్యంలో గత కొంతకాలంగా జోగి రమేష్ రాజకీయంగా తన స్పీడ్ తగ్గించారు. అయితే ఎప్పుడూ జగన్ మోహన్ రెడ్డికి



వ్యతిరేకంగా మాత్రం మాట్లాడలేదు.

**లోకేష్ ఆగ్రహం...**

మంత్రి పార్థసారధి, ఎమ్మెల్యే గౌతు శిరీషలపై టీడీపీ ప్రధాన కార్యదర్సి నారా లోకేష్ మండిపడ్డారు. వారు నూజివీడులో నిర్వహించిన సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం ఆవిష్కరణ ర్యాలీలో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు. ఆయన పాల్గొనడంపై సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరిగింది. ఆయన కొంత కాలంగా వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. పలు కేసుల్లో ఆయన ఇరుక్కున్నారు. అయితే ఇప్పుడు టీడీపీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అందుకే టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంటున్నారు. ఇలా జోగి రమేష్ టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొనడంపై ఆ పార్టీ క్యాడర్ సీరియస్ గా స్పందించింది. దీనికి కారణం జోగి రమేష్ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడుఇంటిపై దాడికి వెళ్లారు. అలాగే టీడీపీ నేతలపై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడారు. జోగి రమేష్ తీరు అత్యంత ఘోరంగా ఉండటంతో అప్పట్లో టీడీపీ నేతలు మండిపడేవారు. తాము అధికారంలోకి వస్తే జైలుకు పంపుతామని హెచ్చరికలు జారీ చేసేవారు. అయితే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీలో చేర్చుకుంటున్నారని ఇంకెందుకు.. కొడాలి నాని, వల్లభనేని వంశీలను కూడా చేర్చుకోవాలని సెటైర్లు వేస్తున్నారు. టీడీపీ కార్యకర్తల ఆగ్రహం నారా లోకేష్ దృష్టికి వెళ్లింది. దీంతో అసలేం జరిగిందో ఆయన ఆరా తీశారు. నూజివీడులో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇది టీడీపీ నేతల ఆధ్వర్యంలోనే జరిగింది. అయితే ఈ కార్యక్రమానికి అనూహ్యంగా జోగి రమేష్ హాజరయ్యారు. ఆయనను ఎవరు పిలిచారన్నది బయటకు రాలేదు. నూజివీడు నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా పార్థసారధి ఉండటం, వైసీపీలో ఉన్నప్పుడు ఉన్న పరిచయాల కారణంగా ఆహ్వానించి ఉంటారని భావిస్తున్నారు. సామాజికవర్గ పరంగా ఆలోచించి పిలిచి ఉంటారని ఈ ఇష్యూ ఇంత వరకూ వస్తుందని అనుకోలేదని ఆయన వర్గీయులు అంటున్నారు. మరో వైపు జోగి రమేష్ పై కూడా వైఎస్ఆర్‌సీపీలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఆయనను జగన్ మైలవరం ఇంచార్జ్ గా నియమించి చాలా కాలం అయింది. అయితే ఆయన ఇంత వరకూ నియోజకవర్గంలో ఒక్క కార్యక్రమం కూడా నిర్వహించలేదు. పార్టీ పరమైన కార్యక్రమాలు కూడా నిర్వహించడంలేదని అంటున్నారు. ఇప్పుడు టీడీపీ నేతలతో కలిసి కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు.

# ఇసుక అక్రమార్కులకు చెక్...

**శ్రీకాకుళం, డిసెంబర్ 17, పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు పిలుపుతో శ్రీకాకుళం జిల్లా యంత్రాంగం కదలింది. ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝులిపిస్తోంది. ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్న ఇసుక మాఫియాకి అడ్డుకట్టు వేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఇసుక లోడ్ చేసుకుని ఒక చోట డంప్ చేస్తున్న ట్రాక్టర్లను అడ్డుకున్నారు. ఎచ్చెర్ల మండలంలోని తమ్మినాయుడుపేట వద్ద చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా దుమారం రేపింది. ఎచ్చెర్ల మండలంలోని తమ్మినాయుడుపేట వద్ద ఉండే నాగావళి నది పరివాహక ప్రాంతంలో ఇసుకను అడ్డగోలుగా తవ్వేసుకుంటున్నారు. అక్కడి రేవులో ట్రాక్టర్‌లలో ఇసుకను లోడ్ చేసి వాటిని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాలలో డంప్ చేస్తున్నారు. ఒక చోట ఇసుకను డంప్ చేసిన తర్వాత దానిని అక్రమంగా లారీల్లో లోడ్ చేసి ఇసుకాసురులు సొమ్ములు చేసుకుంటున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే ఈ తంతు తమ్మినాయుడుపేట కేంద్రంగా కొనసాగుతుంది. స్థానికంగా ఉండే రెవెన్యూ, పోలీసు అధికారులు తమ్మినాయుడుపైట వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇసుక మాఫియా మరింతగా రెచ్చిపోతుంది. అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో స్థానికంగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుని చర్యలు తీసుకోవాలని పలువురు సిఎం కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఉన్నత స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సీఎంవో ఆదేశాలతో ఎచ్చెర్ల మండలానికి సంబందించిన రెవెన్యూ, పోలీసు అధికారులు కదిలారు. సిబ్బందితో కలసి తమ్మినాయుడుపేట వద్దకు చేరుకని ట్రాక్టర్లను అడ్డుకున్నారు. అక్కడ ఉండే ఓ చోట ఇసుకను అక్రమంగా నిల్వ చేసినట్లుగా గుర్తించారు. ఇసుకలోడుతో ఉన్న 14 ట్రాక్టర్లను రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది కలసి అడ్డుకున్నారు. ఈ ట్రాక్టర్లను అడ్డుకోవడంతో ఇసుక రవాణాదారులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేసుకోవచ్చని వారు అధికారులతో వాగ్వాదానికి దిగి హడావుడి చేశారు. జాతీయ రహదారిపై వరుసగా ట్రాక్టర్లు, పెద్ద ఎత్తున ఇసుక రవాణాదారులు మోహరించిన దృశ్యాలు అక్కడ కనిపించాయి. ట్రాక్టర్లను అడ్డుకున్న అధికారులు ఇసుక అక్రమ రవాణా వెనుక ఎవరున్నారన్న దానిపై ఆరా తీసే పనిలో పడ్డారు. ట్రాక్టర్లను సీజ్ చేశారు. ట్రాక్టర్ల డ్రైవర్లు అక్కడ నుంచి వాటిని తీసుకువెళ్ళిపోవాలని ప్రయత్నించగా పోలీసులు అడ్డుకుని వాటిని అక్కడే నిలిపివేసారు. నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రెవెన్యూ, పోలీసు అధికారులు వివరించారు. తమ్మినాయుడుపేట నుంచి ఇసుక నిత్యం అక్రమ రవాణా కొనసాగుతుంది. స్థానిక నేతలు తెర వెనుక ఉండి ఈ దందాను కొనసాగిస్తున్నట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ట్రాక్టర్లతో ఇష్టారాజ్యంగా ఇసుకను నదీ పరివాహక ప్రాంతంలో లోడ్ చేసి జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న స్థలాల్లో ఇసుకను డంప్ చేస్తున్నారు. ఇసుకను పెద్ద ఎత్తున నిల్వ చేసిన తర్వాత దానిని లారీలలోకి ఎక్కించి విశాఖపట్నం తరలిస్తూ అక్రమార్కులు సొమ్ములు చేసుకుంటున్నారు. ఇసుకాసురులు లక్షలకు లక్షలు వెనుకేసుకుంటున్నారు. అనధికారికంగా ఇసుకను తరలిస్తూ దందాను బహిరంగంగానే కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో వారు ఇష్టారాజ్యంగా దోచేస్తున్నారు. స్థానిక నేతలు అండదండలు ఇసుకాసురులకి ఉండడంతో సామాన్యులు ఫిర్యాదు చేసేందుకు భయపడుతున్నారు. అసలు తమ్మినాయుడుపేట వద్ద అధికారిక ఇసుక ర్యాంపు లేదు. అధికారిక ర్యాంపులలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇవ్వగా ఇక్కడ అధికారిక ర్యాంపు లేకపోయినప్పటికీ ట్రాక్టర్లలోకి ఇష్టానుసారంగా ఇసుకను లోడ్ చేసి అక్రమంగా తరలించుకుంటున్నారు. యథేచ్ఛగా ఈ ఇసుక దందా తమ్మినాయుడుపేట వద్ద కొనసాగుతుంది.

## జామ్ జెమియా కేసులో కమలం నేత

**విశాఖపట్టణం, డిసెంబర్ 17, పెన్ పవర్:** విశాఖలో వెలుగు చూసిన హనీ ట్రాఫ్ కేసు రాజకీయ రంగు పులుముకుంటోంది. కిలాడీ లేడీ జాయ్ జేమియాతో బీజేపీ యువ నేత చేసిన ఓ ఫోన్ సంభాషణ ప్రస్తుతం లీక్ అయింది. సోషల్ మీడియాలో ఈ వ్యవహారానికి చెందిన ఆడియోలు, ఫోటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.జాయ్ జెమిమా.. హానిట్రాప్ చేయడంలో ఎక్స్‌పర్ట్. ఇప్పుడిమే కేసులో తవ్విన కొద్ది కొత్త కోణాలు.. కొత్త ట్విస్ట్‌లు. లెటెస్ట్‌గా ఓ ఈ కేసులో బీజేపీ యువనేత పేరు ఇప్పుడు బయటికి వచ్చింది. ధనవంతులు, అధికారులు, ఎన్నారైలకు అందమైన ఫోటోలను పంపి వారిని ట్రాప్ చేసి డబ్బులు వసూలు చేయగా.. తాజాగా కొందరు రాజకీయ నేతలు ఆమెకు సహకరించినట్టు తెలుస్తోంది. కావాలంటే ఈ ఆడియో వినండి.జాయ్ జెమిమాతో అవినాష్ మాట్లాడుతున్న ఆడియో విన్నారుగా. అయితే ఇది నిజంగా ఆవినాష్ మాట్లాడాడా? లేదా? అనేది ఇంకా తెలియలేదు. కానీ ఇప్పుడీ ఆడియో వైరల్‌గా మారింది. ఏం కాదు.. ఏం జరిగినా చూసుకుందాం.. వాళ్లు కేసులు పెడితే.. మనమూ పెడదాం.. వాళ్లు సీపీని కలిస్తే.. మనమూ కలుద్దాం.. వాళ్లు కోర్టుకు వెళితే.. మనమూ వెళదాం.. ఇలా ఫుల్ సపోర్ట్ ఇస్తున్నారు ఆ యువనేత. ఇదే కాదు.. జాయ్ జేమియాకు సంబంధించిన మరో ఆడియో కూడా వైరల్‌గా మారింది.ఈ ఆడియోలో ఆమె ఒకరి కోసం బేరం మాట్లాడుతుంది. అమ్మాయిలు సెట్ చేస్తే మీకేంత? మాకేంత? అంటోంది. రెండుగంటలకు ఎంత? ఎప్పుడు పంపాలి? అంటూ చెబుతోంది.జాయ్ జెమిమా కేసులో ఇలా రోజుకో ట్విస్ట్ తెరపైకి వస్తోంది. దీన్ని బట్టి చూస్తే ఈమె వెనక పెద్ద నెట్ వర్క్ ఉన్నట్టు కనిపిస్తోంది. బడాబాబులకు తన ఫోటోలో, వీడియోలతో ఎర వేయడం.. వారిని ముగ్గులోకి దించి నిండా ముంచడం.. ప్రైవేట్‌గా ఉన్నప్పుడు వీడియోలు తీసి బెదిరించడం.. బ్లాక్ మెయిల్ చేయడం.. ఇవన్నీ కామన్ అని తెలుస్తోంది.

## అత్యుత్సాహం కొంపముంచుతోంది...

**కడప, డిసెంబర్ 17 పెన్ పవర్:**జగన్ ఎందుకు టెన్షన్ పడుతున్నారు? నెగిటివ్ క్యాంపెయిన్‌కు కూటమి సర్కార్ ఫుల్‌స్టాప్ పెట్టిందా? దీంతో ఏం చెయ్యాలో జగన్ తికమకపడు తున్నారా? నేరుగా వైఎస్ఆర్ ఫోటో పెట్టి కొత్త ప్రచారం మొదలుపెట్టిందా? టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ పెట్టిన పథకాలను వైఎస్ఆర్ పెట్టినట్టుగా ప్రచారం చేస్తోందా? అవుననే అంటున్నారు అభిమానులు.వైసీపీ అధినేత జగన్ బ్రహ్మాస్త్రం సోషల్ మీడియా. ప్రత్యర్థులపై దారుణంగా కామెంట్స్ పెట్టి ప్రభుత్వంపై విమర్శించేవారు. 2014-19 మధ్యకాలంలో అదే జరిగింది. ఇప్పుడు అదే స్ట్రాటజీని మొదలు పెట్టారు. దీన్ని ముందుగా పసిగట్టిన కూటమి సర్కార్, ఆదిలో చెక్ పెట్టేసింది. దీంతో వైసీపీ సోషల్ మైకులు మూగబోయాయి.వైసీపీ హార్డ్ కోర్ అభిమానులు అక్కడక్కడా కొందరు రీసౌండ్ చేస్తున్నారు. గడిచిన ఆరునెలలుగా తాము ఇస్తున్న సందేశం ప్రజలకు సరిగా రీచ్ కాలేదని తెగ బాధపడు తున్నారట నేతలు. ఈ విషయాన్ని కొందరు నేతలు అధినేత దృష్టికి తెచ్చారట. ఇప్పుడున్న పరిస్థితుల్లో కీలక నేతలు మీడియా ముందుకొచ్చి మాట్లాడడం తప్పితే మరొక మార్గం లేదని అన్నారట అధినేత.ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల.. వైఎస్ఆర్ ఫోటో పెట్టుకుని ప్రజల్లోకి వెళుతున్నారు. ఆమె మాట్లాడిన ప్రతీ మాటలో వైఎస్ఆర్‌ను ప్రస్తావిస్తున్నారు. దీన్ని పసిగట్టిన వైసీపీ, సోషల్ మీడియా ద్వారా ఇటు టీడీపీ, అటు కాంగ్రెస్‌కు సమాధానం ఇవ్వాలని ప్లాన్ చేసింది.. ఆ విధంగా ముందుకెళ్తోంది.రీసెంట్‌గా సోషల్ మీడియా ఓ పోస్టు పెట్టింది వైసీపీ. రూ. 2లకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదల కడుపు నింపిన నాయకుడు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అంటూ కొత్త ప్రచారం మొదలుపెట్టేసింది. ఆ పోస్టును చూసి చాలామంది నవ్వుకుంటున్నారు.చనిపోయిన తండ్రిని నవ్వులు పాలయ్యేలా వైసీపీ ప్రచారం మొదలుపెట్టిందని కొందరు మాట్లాడుకోవడం మొదలైంది. రెండు రూపాయలు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టింది టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ అని, ఈ విషయం ఎవర్ని అడిగినా చెబుతాడు. ఇప్పటికీ ఆ స్కీమ్ కొనసాగుతోంది కూడా.నాటి నుండి నేటి వరకు నాలుగు దశాబ్దాలు గడిచినా అది కంటిన్యూ అవుతోంది. ఎన్టీఆర్ పెట్టిన రేషన్ స్కీమ్‌ను వైఎస్ఆర్ పెట్టినట్టుగా ప్రచారం చేసుకుంటోంది. తన రాజకీయాల కోసం తండ్రిని జగన్ బాగానే వాడుకుంటున్నారనే ప్రచారం లేకపోలేదు. కాకపోతే కరోనా సమయంలో పేదలకు ఉచితంగా బియ్యం ఇవ్వాలని నిర్ణయించింది కేంద్రం.వైసీపీ చేసిన పోస్టుకు కామెంట్లు తెగ పడిపోతున్నాయి. చనిపోయిన తండ్రిని ఎందుకు తెరపైకి తెచ్చావంటూ ప్రశ్నించేవాళ్లు లేకపోలేదు. 2019 ఎన్నికల్లో తండ్రి, తల్లి, చెల్లిని ఉపయోగించుకుని, ఆ తర్వాత వారిని దూరంగా పెట్టావంటూ మండిపడుతున్నారు. మళ్లీ తండ్రి భజన మొదలైందని అంటున్నారు. మరి వైసీపీ పథకాలేమయ్యాంటూ ప్రశ్నించడం కొందరి వంతైంది. మొత్తానికి జగన్ ఏ అంశం ఎత్తుకున్నా బూమరాంగ్ అవుతోందన్నమాట.

## టాప్ 3 లోకి పుష్ప




**హైదరాబాద్, డిసెంబర్ 17, పెన్ పవర్:** బాక్సాఫీస్ వద్ద 'పుష్ప 2' అస్సలు ఆగడం లేదు. మొదటి ఆరు రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ సినిమా ఇప్పుడు తర్వాతి ఐదు రోజుల్లోనే రూ.1400 కోట్ల మార్కును కూడా దాటేసింది. 11 రోజుల్లోనే రూ.1400 కోట్ల మార్కును దాటింది. వసూళ్లలో ఆల్ టైమ్ టాప్ ఇండియన్ సినిమాగా నిలవడం కోసం రేసును ప్రారంభించింది. రూ.2000 వేల కోట్లు పైగా వసూలు చేసిన 'దంగల్' టాప్ ప్లేస్‌లో ఉంది. రూ.1800 కోట్లకు పైగా వసూలు చేసిన 'బాహుబలి 2' రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఇప్పుడు 'పుష్ప 2' కూడా 11 రోజుల్లో రూ.1400 కోట్లకు పైగా వసూలు చేసి టాప్-3కి చేరుకుంది.ముఖ్యంగా 'పుష్ప 2' హిందీ వసూళ్ల జాతర ఇప్పట్లో ఆగేలా లేదు. 11వ రోజు కూడా ఈ సినిమా హిందీ వెర్షన్ రూ.54 కోట్ల నెట్‌ను వసూలు చేసింది. ఇది ఒక హిస్టారికల్ రికార్డు. మొత్తంగా 11 రోజుల్లో రూ.561 కోట్ల నెట్ వసూళ్లను 'పుష్ప 2' హిందీ వెర్షన్ సాధించింది. ఇక్కడ కూడా అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ సినిమాల్లో మూడో స్థానాన్ని 'పుష్ప 2' సాధించింది. మొదటి మూడు స్థానాల్లో రూ.627 కోట్లు వసూలు చేసిన 'స్త్రీ 2', రూ.585 కోట్లు వసూలు చేసిన 'జవాన్' ఉన్నాయి. ఇంకో మూడు నాలుగు రోజుల్లో ఈ రికార్డును కూడా 'పుష్ప 2' దాటేసే అవకాశం ఉంది.సినిమా రన్ పీక్‌లో ఉండగానే 'పీలింగ్స్' వీడియో సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాకు సంబంధించిన వీడియో సాంగ్‌ను టీ-సిరీస్ విడుదల చేసింది. ఇప్పటికే ఈ పాటకు సంబంధించిన ఎడిట్స్ కూడా ట్విట్టర్‌లో ప్రారంభం అయిపోయాయి. సినిమాలో ఈ సాంగ్ పెద్ద హిట్ అయింది. ఇప్పుడు వ్యూస్ పరంగా కూడా సెన్సేషన్ సృష్టించే అవకాశం ఉంది'పుష్ప 2' లాంటి పెద్ద హిట్ కొట్టిన తర్వాత ఎవరికైనా నెక్స్ట్ ఏంటి? అనే ప్రశ్న తలెత్తడం సహజం. అల్లు అర్జున్ ఇప్పుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో సినిమా చేయడానికి సిద్ధం అవుతున్నారు. త్రివిక్రమ్ ఇప్పటివరకు టచ్ చేయని జోనర్‌లో సినిమా చేస్తున్నట్లు నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఇప్పటికే ప్రకటించారు. 'పుష్ప 2' సినిమా లాంటి పెద్ద సక్సెస్ తర్వాత అల్లు అర్జున్ నటిస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## భారత్‌కు తప్పిన ఫాలో-ఆన్ గండం.. గబ్బా టెస్ట్‌లో ముగిసిన నాలుగవ రోజు ఆట

- నాలుగవ రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్ స్కోర్ 252/9
- ఇంకో 193 పరుగులు వెనుకబడిన టీమిండియా
- రాణించిన కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా
- మరోసారి దారుణంగా విఫలమైన కెప్టెన్ రోహిత్, విరాట్ కోహ్లీ



**హైదరాబాద్ పెన్ పవర్:** బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం వేదికగా జరుగుతున్న మూడవ టెస్ట్ మ్యాచ్‌లో నాలుగవ రోజు ఆట పూర్తయింది. ఓవర్ నైట్ స్కోరు 51/4తో బ్యాటింగ్ ఆరంభించిన భారత్... ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 252 పరుగులు చేసింది. వర్షం పలుమార్లు అంతరాయం కలిగించిన నాలుగవ రోజున భారత్ 201 పరుగులు మాత్రమే జోడించింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా ఇంకో 193 పరుగులు వెనుకబడి ఉంది. కేఎల్ రాహుల్ 84, రవీంద్ర జడేజా 77 పరుగులతో రాణించడంతో భారత్ ఫాలో-ఆన్ గండాన్ని తప్పించుకుంది.

ఆట ముగిసే సమయానికి జస్ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్ క్రీజులో ఉన్నారు. చివరి వికెట్‌కు వీరిద్దరూ 39 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆకాశ్ దీప్ 27, బుమ్రా 10 పరుగులతో ఆసీస్ బౌలర్లకు చివరిలో చిరాకు తెప్పించారు.

ముఖ్యంగా ఆకాశ్ దీప్ 31 బంతులు ఎదుర్కొని 2 ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా కూడా ఒక భారీ సిక్సర్ బాదడం విశేషం.

ఇక భారత బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ 4, కేఎల్ రాహుల్ 84, శుభ్‌మాన్ గిల్ 1, విరాట్ కోహ్లీ 3, రిషబ్ పంత్ 9, రోహిత్ శర్మ 10, రవీంద్ర జడేజా 77, నితీశ్ కుమార్ రెడ్డి 16, మహ్మద్ సిరాజ్ 1, జస్ప్రీత్ బుమ్రా 10 (బ్యాటింగ్) ఆకాశ్ దీప్ 27(బ్యాటింగ్) పరుగులు సాధించారు. ఆసీస్ బౌలర్లలో ప్యాట్ కమ్మిన్స్ 4, మిచెల్ స్టార్క్ 3, జాస్ హేజెల్‌వుడ్, నాథన్ లియోన్ చెరో వికెట్ తీశారు.

## ఆస్ట్రేలియాకు బిగ్ షాక్.. గాయం కారణంగా బీజీటీ సిరీస్‌కు స్టార్ పేసర్ దూరమయ్యే అవకాశం!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా స్టార్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో గాయపడ్డారు. కుడి కాలు పిక్కలు పట్టేయడంతో అతడు మ్యాచ్ మధ్యలోనే మైదానం వీడారు. ఈ గాయం కారణంగా భారత్‌తో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో మిగిలిన రెండు మ్యాచ్‌లకు అతను దూరమయ్యే అవకాశం ఉందని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. ఒకవేళ హేజిల్‌వుడ్ దూరమైతే ఆసీస్ బౌలింగ్ ఎటాక్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. బ్రిస్బేన్ టెస్టు మ్యాచ్‌లో హేజిల్‌వుడ్ కుడి కాలు పిక్కలు పట్టేయడంతో తీవ్ర ఒత్తిడికి గురయ్యాడని క్రికెట్ ఆస్ట్రేలియా తన అధికారిక ప్రకటనలో పేర్కొంది. "అతను మిగిలిన టెస్ట్ సిరీస్‌కు దూరమయ్యే అవకాశం ఉంది" అని తెలిపింది. మంగళవారం కెప్టెన్ పాట్ కమ్మిన్స్, స్టీవ్ స్మిత్, టీమ్ ఫిజియో నిక్ జోన్స్‌తో చర్చించిన తర్వాత హేజిల్‌వుడ్ మైదానం నుంచి బయటకు వెళ్లిపోయాడు. ఈరోజు కేవలం ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. హేజిల్‌వుడ్ గాయం తీవ్రతను తెలుసుకోవడానికి స్కానింగ్ కోసం తీసుకెళ్లినట్లు సీఏ తెలిపింది.

కాగా, సోమవారం నాడు ఓ అద్భుతమైన బంతితో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని హేజిల్‌వుడ్ పెవిలియన్‌కు పంపిన విషయం తెలిసిందే. ఇక అడిలైడ్‌లో జరిగిన పింక్ బాల్ టెస్ట్‌కు కూడా గాయం కారణంగానే ఈ స్టార్ పేసర్ దూరమయ్యాడు. ఇప్పుడు మూడో టెస్టుకు పేసర్ స్కాట్ బోలాండ్ స్థానంలో తిరిగి జట్టులోకి వచ్చాడు.




## అనామక బౌలర్ అరుదైన రికార్డు.. టీ20ల్లో డబుల్ హ్యాట్రిక్




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచానికి క్రికెట్ పరిచయమైన తొలినాళ్లలో ఎక్కువగా బౌలింగ్ ఫ్రెండ్లీ వికెట్లు కనిపించేవి. అందునా, బ్యాటర్ల వద్ద సరైన మెళుకువలు, ప్రణాళికలు అంటూ లేకపోవడటంతో టప టపా వికెట్లు నేలరావేవి. హ్యాట్రిక్‌ల మీద హ్యాట్రిక్‌లు నమోదయ్యేవి.

కానీ, ఇప్పుడంతా బ్యాటర్లదే ఆధిపత్యం. భారీ స్కోర్లు నమోదు కావడానికి ఫ్లాట్ పిచ్‌లు తయారు చేస్తుండటంతో హ్యాట్రిక్ సంగతి దేవుడెరుగు వికెట్లు తీయడమే గగనంగా మారింది. అంతర్జాతీయ క్రికెట్‌లో అడపాదడపా అటువంటి సన్నివేశాలు కనిపిస్తున్నాయి. అలాంటిది ఓ అనామక ఏకంగా డబుల్ హ్యాట్రిక్ తీసి వారెవ్వా అనిపించాడు.అర్జెంటీనా బౌలర్ హెర్నర్ ఫెన్నెల్ డబుల్ హ్యాట్రిక్

సాధించాడు. ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్ సబ్ రీజనల్ అమెరికా క్వాలిఫయర్ టోర్నీలో భాగంగా కేమన్ ఐలాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫెన్నెల్ 4 బంతుల్లో 4 వికెట్లు పడగొట్టాడు. తద్వారా 36 ఏళ్ల టీ20ల్లో డబుల్ హ్యాట్రిక్ సాధించిన ఆరో బౌలర్‌గా నిలిచాడు. అంతేకాదు, టీ20 క్రికెట్‌లో బహుళ హ్యాట్రిక్‌లు సాధించిన ఆరో బౌలర్.. ఫెన్నెల్. ఇతను గతంలో 2021 ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ అమెరికాస్ రీజియన్ క్వాలిఫైయర్ టోర్నీలో పనామాపై హ్యాట్రిక్ సాధించాడు.ఫెన్నెల్ కంటే ముందు టీ20ల్లో డబుల్ హ్యాట్రిక్‌లు సాధించిన బౌలర్లు ఐదుగురు ఉన్నారు. ఆఫ్ఘనిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్, శ్రీలంక లెజెండ్ లసిత్ మలింగ , ఐర్లాండ్‌కు చెందిన కర్టిస్ క్యాంఫర్ , వెస్టిండీస్ ఆల్ రౌండర్ జాసన్ హెూల్డర్., లెసోతోకు చెందిన వసీమ్ యాకూబ్ ఈ ఘనత సాధించారు.

ఈ మ్యాచ్‌లో చేదు విషయం ఏమిటంటే.. ఫెన్నెల్ డబుల్ హ్యాట్రిక్ సాధించినప్పటికీ, అర్జెంటీనా 22 పరుగుల తేడాతో కేమన్ ఐలాండ్స్‌తో చేతిలో ఓడిపోయింది. కేమన్ ఐలాండ్స్ నిర్ధేశించిన 116 పరుగుల ఛేదనలో అర్జెంటీనా 94 పరుగులకే ఆలౌటైంది.



దిశా పటానీ యొక్క తాజా లుక్: చీరలో స్టైలింగ్‌లో మాస్టర్ క్లాస్

## సూపర్‌హీరో చిత్రంలో 'సాహెూ' బ్యూటీ

**హైదరాబాద్ పెన్ పవర్:** సాహెూ చిత్రంలో ప్రభాస్ సరసన నటించింది శ్రద్ధా కపూర్. ఆ సినిమాలో శ్రద్ధా అందచందాలు, నటనకు అభిమానులు ముగ్ధులయ్యారు. నిజానికి ఆషిఖి 2, ఏక్ విలన్ లాంటి చిత్రాలతో శ్రద్ధా ఇటు దక్షిణాదిలోను అభిమానులను సంపాదించుకుంది. ఈ బ్యూటీ ఇటీవలే స్త్రీ 2 లో నటించింది. ఈ సినిమా 2024లో బిగ్గెస్ట్ హిట్ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఈ ఏడాదిలో తూ జీ తూ మే మక్కర్, స్త్రీ 2 లాంటి హిట్ చిత్రాలతో అభిమానుల ముందుకు వచ్చిన ఈ బ్యూటీ తదుపరి చిత్రాన్ని ఇంకా ప్రకటించలేదు.ప్రస్తుతం శ్రద్ధా ప్రకటన ఏమిటన్నది సస్పెన్స్ గా మారింది. నిజానికి సినిమాలకు సంతకం చేసే విషయంలో శ్రద్ధా కపూర్ చాలా సెలెక్టివ్‌గా ఉంది. 2020 చిత్రం స్ట్రీట్ డ్యాన్సర్ 3%ణ% తర్వాత %-%స్త్రీ 2%-%లో మాత్రమే కనిపించింది. ఆ తర్వాత మరో సినిమాని ప్రకటించలేదు. శ్రద్ధా కపూర్ ఓ సినిమాలో భాగమై నెలలు గడుస్తోంది. ఆమె సైన్ చేయబోయే తదుపరి ప్రాజెక్ట్ ఏది అనేది అంతు చిక్కక అభిమానులు ఉత్కంఠగా వేచి చూస్తున్నారు.

ఇంతలోనే రెడ్డిటర్లు తమకు తోచిన ఊహాగానాలను ప్రచారం చేస్తున్నారు. శ్రద్ధా గతంలో మాట్లాడిన ఒక వీడియోని వారు షేర్ చేసారు. %--%కాబట్టి నా తదుపరి చిత్రం ఏమిటో ఇప్పుడే అధికారికంగా ప్రకటించలేను. జనవరిలో ప్రకటిస్తాను%--% అని శ్రద్ధా అంటోంది వీడియోలో. ఇది విన్న తర్వాత శ్రద్ధా క్రిష్ 4లో భాగమవుతుందని అనుకుంటున్నట్టు నెటిజనులు ఊహించారు. క్రిష్ 4 గురించి జనవరిలో ప్రకటిస్తామని నిర్మాత రాకేష్ రోషన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. దీంతో శ్రద్ధా ప్రకటన దానికి సమాంతరంగా ఉందని, క్రిష్ 4 గురించే ప్రకటిస్తుందని అంతా భావిస్తున్నారు. ఇంతలోనే ఈ బ్యూటీ దర్శకనిర్మాత సిద్ధార్థ్ ఆనంద్ కార్యాలయంలో కూడా కనిపించింది. సిద్ధార్థ్ ఆనంద్ తదుపరి టైగర్ వర్సెస్ పఠాన్ రూపకల్పనలో బిజీగా ఉన్నారు. ఈ సమయంలో అతడిని కలవడం అంటే కచ్చితంగా యష్ రాజ్ ఫిలింస్ లో శ్రద్ధా పని చేస్తోందని కూడా ఊహాగానాలు సాగుతున్నాయి. అలాగే ఏక్తాకపూర్ నిర్మించే నాగిన్ ఫ్రాంఛైజీలో కూడా శ్రద్ధా నటిస్తుందని ఊహాగానాలు సాగుతున్నాయి.





శ్రీముఖి యొక్క ఫూల్‌సైడ్ పోజ్: గ్లామర్ యొక్క స్ప్లాష్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com